ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శుక్రవారం 05, మే 2023 | 16 పేజీలు






# కలబడితే.. కలిసొస్తాం

- బీఆర్ఎస్ విషయంలో బీజేపీ పెద్దల వైఖరేంటి
- అక్రమాలు జరిగాయంటూనే విచారణలో జాప్యమేలా
- అధికారంలోకి రావడం సరే అందుకు తగ్గ ప్రయత్నాలేవీ
- బీజేపీ పెద్దల ఎదుట పలు అనుమానాలు వ్యక్తం చేసిన పొంగులేటి, జూపల్లి
- కేసీఆర్‌ను గద్దె దించగలిగే పార్టీలోనే చేరుతామని స్పష్టీకరణ
- లక్ష్యాన్ని చేరుకోవడంలో రోడ్ మ్యాప్‌పై చర్చించిన నేతలు
- పొంగులేటితో చర్చలపై సంతృప్తి వ్యక్తం చేసిన ఈటల బృందం
- పొంగులేటిని బీజేపీలోకి ఆహ్వానిస్తున్నాం : బండి సంజయ్
- రాజకీయాల్లో రాత్రికిరాత్రే నిర్ణయం తీసుకోలేం : పొంగులేటి

మూడోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కలలను కల్లలు చేయడం కోసం గట్టిగా కలబడ గల పార్టీతో కలిసి ముందుకు సాగుతామని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2 లో..

## మహిళ మృతిలో వీడిన మిస్టరీ

- సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును చేధించిన మూడు పోలీస్ బృందాలు
- రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు నిర్ధారణ
- వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్

2వపేజీలో...
















# కలబడితే.. కలిసొస్తాం



(మొదటి పేజీ తరువాయి..)

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివారెడ్డి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించేందుకు ఈటల రాజేందర్ నాయకత్వంలో చేరికల కమిటీ గురువారం పొంగులేటితో భేటీ అయింది. గురువారం మధ్యాహ్నం ఖమ్మంలోని పొంగులేటి నివాసానికి చేరుకున్న బృందం పొంగులేటితో మూడు గంటల పాటు సుదీర్ఘ చర్చలు జరిపింది. చేరికల కమిటీ ఛైర్మన్ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, యన్నం శ్రీనివాసరెడ్డి, మహేశ్వరరెడ్డిలు పొంగులేటితో పాటు మహబూబ్‌నగర్‌కు చెందిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులతో చర్చలు జరిపారు. ఖమ్మం జిల్లాలో పెద్దగా పట్టు లేని బీజేపికి జన బలం కలిగిన పొంగులేటి వంటి నాయకుడు అవసరాన్ని ఈ సందర్భంగా బీజేపీ నేతలు గుర్తు చేయగా తమకున్న అనుమానాలపై పొంగులేటి, జూపల్లిలు సదరు నేతలతో మాట్లాడినట్లు సమాచారం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌ను గద్దె దించడంలో కేంద్రంలోని పెద్దలు సీరియస్‌గా తీసుకున్నారా అని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. బీఆర్‌ఎస్ విషయంలో బీజేపీ వైఖరి, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో వెనుకబాటుతనం తదితర అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. కేటీఆర్ కుంటుబం ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని వేల కోట్ల అక్రమాలకు పాల్పడిందని నిత్యం ఆరోపణలు చేసే బీజేపీ, కేంద్రంలో అధికారంలో ఉండి కూడా విచారణలో జాప్యమెందుకని ప్రశ్నించినట్లు సమచారం. ఈ విషయంలో సామాన్య ప్రజల నుండి తమ వరకు ఇవే అనుమానాలు ఉన్నాయన్న అంశాన్ని కమిటీ దృష్టికి తీసుకుళ్లినట్లు తెలుస్తోంది. తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమంటున్న బీజేపీ అందుకు తగ్గ దూకుడు పెంచకపోవడంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.

అయితే ఈ విషయంలో పొంగులేటి, జూపల్లి వ్యక్తం చేసిన పలు అనుమానాలకు, ప్రశ్నలకు ఈటెల బృందం సంతృప్తికరమైన సమాధానమే ఇచ్చినట్లు తెలుస్తోంది. అది బీజేపీ అయినా కాంగ్రెస్ అయినా మారో పార్టీ అయినా బీఆర్‌ఎస్‌ను గద్దె దించగలిగిన పార్టీతోనే తమ ప్రయాణం ఉంటుందని ఇరువురు నేతలు కుండ బద్ధలు కొట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ వ్యతిరేక శక్తులను కూడగడుతున్నట్లు ఈటెల సమాధానమిచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ నేతలతో పాటు కర్ణాటక ఎన్నికల తర్వాత డిల్లీ పెద్దలు కూడా ఇక్కడే పూర్తి దృష్టి పెట్టబోతున్నారని కేసీఆర్‌ను గద్దె దించే శక్తి బీజేపీకి తప్ప మరో పార్టీకి లేదని ఈటెల భరోసా ఇచ్చినట్లు తెలుస్తోంది. చర్చల అనంతరం పొంగులేటి, జూపల్లిలు తమ అభిప్రాయాన్ని త్వరలో తెలియజేస్తామని తెలిపినట్లు సమచారం. అదలా ఉండగా పొంగులేటి, జూపల్లిలతో లంచ్ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన ఈటెల రాజేందరళ్ చర్చలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను గద్దె దించే లక్ష్యంలో పొంగులేటి, జూపల్లిలు తమతో కలిసి వస్తారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

**–పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీజేపీలోకి ఆహ్వానిస్తున్నాం**

**: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీజేపీలోకి రావాలని ఆహ్వానిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. కేసీఆర్ నియంత పాలనను వ్యతిరేకించే వాళ్లు, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలనుకునేవాళ్లంతా బీజేపీలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈటల రాజేందర్‌తో విభేదాలున్నట్లు వస్తున్న వార్తలను తోసిపుచ్చారు. మీడియా ఎన్ని గుచ్చి గుచ్చి ప్రశ్నలేసినా, ఎన్ని విబేధాలు సృష్టించాలనుకున్నా మీ కోరిక నెరవేరదని స్పష్టం చేశారు. మేమంతా ఒక్కటే, మా అందరి లక్ష్యం ఒక్కటే కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి బీజేపీ ఆధ్వర్యంలో రామరాజ్యాన్ని స్థాపించడమే ధ్యేయమని వాఖ్యానించారు. అందులో భాగంగా ఈటల రాజేందర్ సహా పార్టీ నేతలు ఇతర పార్టీల్లో ఉన్న నేతలను కలిసి బీజేపీలోకి ఆహ్వానిస్తున్నారని, అందులో తప్పేముందని ప్రశ్నించారు. బీజేపీ పార్టీలో నాయకుల మధ్య ఎవరికీ విభేదాలు లేవన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారనీ, బీఆర్‌ఎస్‌ను అడ్డుకునే దమ్ము ధైర్యమున్న పార్టీ బీజేపీ మాత్రమేనని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు. రాబోయేది బీజేపీ రామరాజ్యమే అని అన్నారు.

**రాజకీయాల్లో రాత్రికిరాత్రే నిర్ణయం తీసుకోలేం**

**–అలస్యమైనా ప్రజామోదయోగ్యం వైపే మొగ్గ**

**–ఎజెండా ఉండి. జెండా ఏంటో త్వరలోనే వెల్లడిస్తాం**

**–బీజేపీ నేతలతో భేటీ అనంతరం మాజీ మంత్రి జూపల్లి, మాజీ ఎంపీ పొంగులేటి**

రాజకీయాల్లో రాత్రికి రాత్రే నిర్ణయం తీసుకోనే పరిస్థితి ఉండదు. అలస్యమని భావిస్తున్న వారందరికీ మా సమాధానం ఒక్కటే తప్పకుండా ప్రజామోదయోగ్యం వైపే మొగ్గు చూపుతామని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి బీజేపీ నేతలతో గురువారం భేటీ ముగిసిన అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మభ్యపు మాటలతో మూడోసారి కూడి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని అధికారంలోకి రానివ్వకపోవడే తమందరి అంతిమ లక్ష్యమన్నారు. అందుకోసం రెండు మెట్లు కాదు ఎన్ని మెట్లు దిగడానికైనా తాము సిద్ధమన్నారు. బీజేపీ, కాంగ్రెస్లఓ కాదు ఇతరత్రా పార్టీల నుంచి కూడా ఆహ్వానం ఉందన్నారు. కేసీఆర్‌ను అధికారంలోకి రానివ్వొదనేదే తమ ప్రధాన ఎంజెడా అని త్వరలోనే జెండా ఎంటో ప్రకటిస్తామని తెలిపారు. ప్రస్తుతం జరిగిన భేటీలో కేసీఆర్‌ను నిలువరించేందుకు తాము ఏ విధంగా ముందుకు వెళ్తున్నామో బీజేపీ నేతలతో చర్చించినట్లు తెలిపారు. వారి కూడా తమ విధి విధానాలను వెల్లడించారని పేర్కొన్నారు. ఇంకా చర్చలు తొలి దశలోనే ఉన్నాయని, కాస్తా ఆలస్యమైన ప్రజాభీష్టా నిర్ణయానికే జై కొడతామని తెలిపారు. అంతే తప్ప ఫలానా పార్టీ వైపు తాము మొగ్గు చూపుతున్నాం అని వస్తున్న వార్తలన్ని అవాస్తమని కొట్టి పారేశారు.

# మహిళ మృతిలో వీడిన మిస్టరీ

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం రామన్నకుంట తండాకు చెందిన ఒక మహిళ(45) మృతి ఘటనపై నెలకొన్న మిస్టరీని పోలీసులు చేధించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కిడ్నాప్, హత్య కేసు నమోదు చేసి విచారణ చేసిన పోలీసులు ఎట్టకేలకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మృతికి గల కారణాలను వివరించారు. బాణోతు నీలమ్మ(45) తన అత్తగారు బాణోత్



మల్లమ్మతో కలిసి ఖమ్మంలో చికిత్స కోసం రాగా చైతన్య నగర్ క్రాస్ రోడ్డు వద్ద గ్రాండ్ ఫర్నీచర్ షాప్ ఎదుట రోడ్డు దాటుతుండగా ఎల్లంకి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ద్విచక్రవాహనంతో ఆమెను బలంగా ఢీకొట్టాడు. దీంతో ఆమె తలకు తీవ్రమైన గాయం కావడంతో రోడ్డుపై పడిపోయింది. ఈ క్రమంలో ఓ ఆటో డ్రైవర్ ఆమెను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా ఆమె చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందిందని తెలిపారు. బైక్ వ్యక్తిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ విషయం తెలియక కుటుంబ సభ్యులు కిడ్నాప్, హత్యగా ఫిర్యాదు చేయడంతో పలు అనుమానాలు వ్యక్తమయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో సమగ్ర విచారణ జరపగా నీలమ్మ రోడ్డు ప్రమాదం వల్లే మృతిచెందినట్లు నిర్ధారణ అయ్యిందన్నారు. నీలమ్మ కేసును చేధించిన అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్‌తో పాటు ఖమ్మం టౌన్ ఏసీపీ గణేష్, ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్, సీపీఎస్ ఏసీపీ రవికుమార్ ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# గ్రామాభివృద్ధి, గ్రామీణ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పంచాయతీరాజ్ పనితీరు

**–జాతీయస్థాయిలో భద్రాద్రి జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లాగా పేరు రావడం అభినందనీయం**

**–తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా**

భద్రాచలం, ప్రభాతవార్త :

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖలు జిల్లాలోని మండలాలు గ్రామాలలోని ప్రజలకు వెన్నముక్క లాంటివని అటువంటి డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్న అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గ్రామపంచాయతీల వారీగా ప్రతి సమస్యలను అవగతం చేసుకొని సమస్యలు పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎం.హనుమంతరావు, డైరెక్టర్ ప్రదీప్‌కుమార్, జిల్లాలోని ఎంపీడీఓలు, ఎంపీఓలు, ఏపీఓలు, ఐకేపీ, ఎపీఎం సీసీలతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా చేపడుతున్న వివిధ పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని మండల్లాలో ప్రతి గ్రామపంచాయతీలో పంచాయతీరాజ్ ద్వారా చేపట్టే పనులు గ్రామంలోని ఎంపీహెచ్‌ఓలు ప్రత్యేక బాధ్యత వహించాలని, అశ్రద్ధ వహిస్తే సంబంధిత ఎంపీహెచ్‌ఓలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎంపిహెచ్‌ఓలు గ్రామ సెక్రెటరీల సహాయంతో గ్రామాలలో చేపట్టే పనులన్నీ సరిగా జరుగుతున్నవి లేనిది చూసి దానికి సంబంధించిన జిపిఎస్ లోకేషన్ ఫోటోలు 15 రోజుల్లో తనకు పంపించాలని అన్నారు. డిఆర్‌డిఎ ద్వారా బ్యాంకు లింకేజి సంబంధించిన గ్రూపులు చాలా నమ్మకంగా పనిచేయాలని, అందుకు ఐకేపీ, ఎపీఎంలు, సీసీలు గ్రూప్ మహిళలకు ప్రత్యేక అవగాహన కల్పించాలని, ఎటువంటి నిర్లక్ష్యం వహించిన గ్రూపులనేవి నష్టాల్లో ఉంటాయని, బ్యాంకు ద్వారా మనం తీసుకున్న డబ్బు మనం చెల్లిస్తే బ్యాంకు వాళ్లు మన గ్రూపులోపై నమ్మకంతో మరల అప్పులు ఇవ్వడానికి ముందుకు వస్తారని, ఆ విధంగా మహిళలు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ చూపించి పనులు చేసి సంఘాలు బలోపేతం అయ్యేలా చూడాలని అందుకు గ్రామీణ అభివృద్ధి అధికారి ప్రతిరోజు మహిళా గ్రూపులకు వెళ్లే విధంగా చూడాలని, ఈ మూడు నెలల్లో సంఘంలోని మహిళలందరూ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనించేలా చూడాలని అన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి పల్లెలు పచ్చగా హరితవనంగా కళకళలాడటానికి, గ్రామాలు శుభ్రంగా ఉండడానికి పల్లె ప్రగతి హరితహారం కార్యక్రమాలు ప్రవేశపెట్టడంతో చాలా వరకు గ్రామాలు పల్లెలు పచ్చదనంగా కళకళలాడుతున్నాయని, జాతీయస్థాయిలో




భద్రాద్రి జిల్లాకు స్వచ్ఛ సర్వేక్షన్ జిల్లాగా పేరు రావడం చాలా సంతోషమని, ఇందులో అధికారుల కృషి ఎంతో ఉందని, ఇంకా జిల్లాను అభివృద్ధి చెందే విధంగా అధికారులు కృషి చేయాలని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు దరి చేరవని, ఇటువంటి వ్యాధులను దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అనంతరం ఎం.హనుమంతరావు డైరెక్టర్ మాట్లాడుతూ.. భద్రాద్రికొత్తగూడెం జిల్లా స్వచ్ఛ సర్వక్షన్ పల్లె ప్రగతి తెలంగాణ హరితహారం కార్యక్రమాలు నిర్వహించడంలో జిల్లా అగ్రగామిగా ఉందని, అందుకు జిల్లా కలెక్టర్‌ని, అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ కొన్ని మండలాల్లో వైకుంఠధామాలలో కరెంటు నీటి సౌకర్యం సరిగా లేవని, తప్పనిసరిగా వైకుంఠధామాలలో కరెంటు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, కరెంటు కనెక్షన్ సాధ్యం కాకపోతే సోలార్ కనెక్షన్ ఏర్పాటు చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని, అలాగే తెలంగాణ క్రీడా ప్రాంగణాలు ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని, అందుకు మండలంలోని ఎంపీడీఓలు, ఎంపీఓలు గ్రామాలలో గ్రామసభను క్రీడా స్థలాలకు భూములను గుర్తించి క్రీడాకారులకు అనుకూలంగా ఉండేలా చూడాలని గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు అభివృద్ధి దిశగా ఉండేలా చూడాలని, అలాగే ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు వాడకం లేకుండా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. అలాగే గ్రామాలలో ఈజీఎస్ ద్వారా చేపట్టే పనులలో జాబ్ కార్డ్ ఉన్న వారందరికి పనులు కల్పించాలని అందుకు ఎంపీడీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈజీఎస్ ఏపీవోలకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ కూలీలకు సక్రమంగా డబ్బులు అందేవిధంగా చూడాలని కూలీలు తప్పనిసరిగా 8 గంటలు పనిచేసే విధంగా చేసి వారికి సక్రమంగా ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు ప్రకారం వేతనం అందాలని అన్నారు. ఈజీఎస్ పనులు కల్పించడంతో ఎవరైనా ఏపీవోలు అశ్రద్ధ చూపితే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పనులన్ని గ్రామపంచాయతీల వారీగా కంప్లీట్ అయ్యేలా చూడాలని అధికారులు ఆదేశించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న పంచాయతీరాజ్ గ్రామీణ అబివృద్ధి శాఖ తరుపున చేపట్టిన పనుల గురించి అంశాల వారీగా ప్రజేంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రిన్సి పల్ సెక్రటరికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్, గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదనాచారి, భద్రాచలం ప్రత్యేక అధికారి నాగలక్ష్మి, జిల్లాలోని ఎంపీడీవోలు, ఎంపీవోలు ఐకేపి ఏపీఎంలు ఈజీఎస్ ఏపీవోలు సీసీలు గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఇతర శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థినిపై ఉపాధ్యాయుడి వేధింపులు

**- స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు**

**- పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు**

**- పరారీలో ఉపాధ్యాయుడు**

చుంచుపల్లి, మే 4 – ప్రభాతవార్త:



మండలంలోని విద్యానగర్‌కాలనీలో ఉన్న శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాలలో ఆరవతరగతి చదువుతున్న విద్యార్థినిపై అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గత కొంత కాలంగా అసభ్యకరమైన సెల్‌ఫోన్ మెసేజ్‌లు పెడుతూ వేదింపులకు పాల్పడుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... చుంచు పల్లి మండలం విద్యానగర్ పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి శ్రీచైతన్య ప్రైవేట్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థినిని అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఈ కీచక ఉపాధ్యాయుడు ఆన్‌లైన్ క్లాసెస్ ద్వారా, సెల్‌ఫోన్‌లో పాఠాలు నేర్పించడం పోయి అసభ్యకరమైన మెసేజ్‌లు పంపుతూ అంతేకాకుండా నన్ను పాఠశాలలో సార్ అని పిలవద్దని, బావా అని పిలవాలని కొంత కాలంగా ఆ విద్యార్థినిని వేదించాడు. ఆ వేదింపులు భరించలేక విద్యార్థిని తల్లిదండ్రులతో చెప్పడంతో తల్లిదండ్రులు వెంటనే తమ గ్రామంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు ఉపాధ్యాయుడుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఉపాధ్యా యుడు పరీరాలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇందుకు గాను శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని, డొనేషన్లు, ఫీజులు, వసూలు చేయడమే కాకుండా విద్యార్థుల భద్రతపై శ్రద్ధ చూపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని తల్లిదండ్రులు రాబోయే కాలంలో మా బిడ్డల భవిష్యత్తు ఏ విధంగా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, రాజకీయ నాయకులు, పాఠశాల లైసెన్సు రద్దు చేయడంతో పాటు ఇలాంటి ఉపాధ్యాయుడికి తగిన బుద్ధి చెప్పాలని కోరుకుంటున్నారు.

# దేశం తెలంగాణ వైపు చూస్తోంది: రేగా

**కరకగూడెం,ప్రభాతవార్త:**

సీఎం కేసీఆర్ దార్శనికతతో దేశమంత ఇపుడు తెలంగాణ వైపు చూస్తుంది దేశచరిత్రలో నూతన శకానికి నాందిపలక బోతున్న బీఆర్ఎస్ జాతీయ రాజకీయాల్లో కీలక పత్ర పోషించనుందని ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు అన్నారు.గురువారం కరకగూడెం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తోమ్మిదేళ్ల కాలంలో దేశాన్ని బీజేపీ నాశనం చేస్తే అదే కాలంలో తెలంగాణలోఅబివృద్ధి పుంతలు తొక్కించిన ఘనత కేసీఆర్దన్నారు.దేశ వ్యాప్తంగా పాపులారిటి గల నాయకుడు కేసీఆర్ అని ఆయన పునరుద్ఘాటించారు.ప్రపంచంలోని ఏదేశానికి లేని మానవవనరులు సారవంతమైన భూములు,నీటి లబ్యత ఉన్నప్పటికీ,అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు కనీస అవసరాలకు కూడా దేశ ప్రజలు ఇంకా అంగలారుస్తుండటం విషాదం,ఇప్పటికీ కోట్ల మందికి నాణ్యమైన విద్య,వైద్యం అదని ద్రాక్షే. మానవాబివృద్ధి సూచిక మనమింకా అట్టుగుననే ఉండటం సిగ్గుచేటు.తలసరి ఆదాయంలో కానీ,అబివృద్ధికి సూచికగా నిలిచే తలసరి విద్యుత్ వినియోగంలో గానీ మనం ఇంకా వెనబడే ఉన్నాం.విటన్నింటి సాదించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయి.దార్శనికత లేని నాయకత్వ ఫలితమే దీనికి కారణం.అన్నిరుగ్మతులను తీరుస్తామని గుజరాతన అభివృద్ధి మాడల్ను దేశమంతా తెస్తామని అదికారం లోకి వచ్చిన మోదీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల ను తీర్చడంలో ఘోరంగా విణలమైంది. గుజరాత్ మాడలన అంగూ మోసపూరిత మాటలతో జనాన్ని వంచించింది.



బీజేపీ అదికారంలోకి వచ్చాక అనేక అనాలోచిత నిర్ణయాల వల్ల ఈ దేశానికి మరింత వెనక్కినెట్టింది.నోట్ల రద్దు పేరిట నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి ఒకరి ఖాతాలోచరూ.15 లక్షలు వేస్తామన్న బీజేపి ప్రజలను మోసం చేసింది.అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని యువతలో ఆవలు రేపి వారి ఆవల మీద నీళ్ల చల్లింది.దేశానికి తిండి పెడుతున్న రైతులకు వ్యతిరేకంగా చట్టాలు చేసి నెలల తరబడి రైతులను రోడ్ల పాలు చేసింది,విద్యుత్ సంస్కరణల పేరిట రైతుల పై మారోమారు దాడికి దిగింది.ఎల్ఐసీ,విశాఖ ఉక్కు,లాంటి సంస్థలను అమ్మకానికి పెడుతున్నది.తన మానస పుత్రడైన అదానీని ప్రపంచ కుబేరుడిని చేసేందుకు మోదీ తెగ ఉత్సా హపడుతున్నాడు.దేశాభివృద్ధి,పేద ప్రజల సంక్షేమాన్ని మరచిన బీజేపీ ప్రభుత్వం కేవలం మాతాన్ని ఎజెండాగా చేసుకొని ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగోడుతున్నది.ప్రజల భావోద్వేగాలను వాడుకొని జాతిని రెండుగా చీల్చి పబ్బం గడుపుకోవాలని చూస్తుంది. మహాత్మగాందీ, నెహ్రూ,అంబేద్కర్ లాంటి మహనీయుల దార్శనికతతో లౌకిక రాజ్యంగాన్ని తీర్చిదిద్దుకున్న దేశాన్ని తిరోగమనం వైపు నడిపిస్తున్నది.భిన్నత్వంలో ఏకత్వాన్ని నాశనం చేసేందుకు బీజేపీ వేగంగా అడుగులు వేస్తున్నది.

దేశం పట్ల భక్తి,ప్రేమ ఉన్న వ్యక్తులు ఇవన్నీ చూస్తూ చేతులు ముడుకుని కూర్చోరుకదా? తెలంగాణలో అభివృద్ధిని సంక్షేమాన్ని సమాపాళ్లలో చేసి చూపించిన నాయకుడు కేసీఆర్.అలాంటి తెలివైన,సత్తా ఉన్న,జన బలం కలిగిన నాయకుడి అవసరం ఇప్పుడు దేశానికి ఉన్నది. రైతుబంధు, రైతుభీమా,24 గంటల నిరంతర విద్యుత్, తాగునీరు అందిస్తున్న ఐకైక నాయకుడు కేసీఆర్.మిసన్ భగీరథ,కళ్యాణలక్ష్మీ,పేసీఆర్ కిట్,తళిత బంధు,పింఛన్లు ఇలా ఎన్నో పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ.వీటన్నింటిని ఉచితాల కింది జమకట్టి విమర్శిస్తున్న బీజేపీ పేదరికం,అసమానతలున్నంతవరకు ప్రజలను ఆదుకోవాల్సి న భాద్యత ప్రభుత్వాలదే అన్న విషయాన్ని మరిచి పోతున్నది.

ఇలాంటిది అద్బుత అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చూసే కదా.పొరుగు రాష్ట్రాల సరిహద్దు గ్రామాల ప్రజలు ఏకగ్రీ

వంగా తీర్మానాల ద్వారా తమను తెలంగాణలో కలపమని కోరుకుటున్నది.ప్రాతాలు ,భాషలకు అతితంగా దేశ ప్రజలు కేసీఆర్ నాయకుడని కోరుకుంటున్నారు.అలాటప్పుడు తను జాతీయ రాజాకీలోకి రాకుండా ఎలా ఉరుకుంటాడు.కేసీఆర్ ఒక బాద్యత కలిగిన నాయకుడు ప్రజకోసం జాతికోసం జతీయ రాజకీయాల్లోకి రావాలి.కేసీఆర్ లాంటి కారణ జన్ములకు అసాధ్యాలుండవు,సాధారణ మనిషి దృక్కోణానికి మహాపురుషుల దృక్కోణానికి ఉన్నతేడా అదే.దాన్ని గ్రహించని మూర్ఖులు ఆయన జాతీయ రంగ ప్రవేశాన్ని విమర్శిస్తు న్నారు. తెలంగాణ పోరాట సమయంలోనూ అపహాస్యం చేసివారే.కానీ ఆయన రాష్ట్రాన్ని సాదించి చూపారు.కేసీఆర్ వంటి కార్యసాదకుడిని గురించి మనమంతా అహ్వానిద్దా, ఆశీర్వాదిద్దాం,దేశ ప్రగతికి భాటలు వేసేందుకు

# రంగం బంజర్‌లో ధాన్యం కొనుగోలు చేయాలని రాస్తారోకో

**తల్లాడ, మే 4, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ రావాలి.. అధికారులు రావాలి... ఎమ్మెల్యే సండ్ర వచ్చి రైతులకు న్యాయం చేయాలని నినాదాలు చేస్తూ టిపిసిసి కార్యదర్శి కోటూరి మానవతారాయ్ ఆధ్వర్యంలో రైతులు మండల పరిధిలోని రంగం బంజర్ గ్రామంలో రోడ్డెక్కటంతో ట్రాఫిక్ స్థంభించిపోయింది. గత 15 రోజుల నుండి ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, రైతు పండిన పంటను అధికారులు కొనే పరిస్థితి లేకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితిలో రోడ్డెక్కాల్సి వచ్చిందని ఇప్పటికైనా అధికారులు వచ్చి రైతులకు న్యాయం చేయాలని రాస్తా రోకో చేపట్టడంతో ట్రాఫిక్ స్థంభించిపోగా విషయం తెలుసుకున్న ఎస్సై సిబ్బందితో రంగం బంజర్ వెళ్ళారు. ఈ సందర్భంగా రాస్తారోకో విరమించుకోవాలని ఎస్సై కోరగా అధికారులు హామీ ఇస్తేనే మా రాస్తా రోకో విరమిస్తామని మానవతారాయ్ అనగా తాను సివిల్ సప్లై అధికారులతో మాట్లాడుతానని చెప్పగా ఎస్సై ట్రాఫిక్ వలన ఇబ్బందులు కలుగుతున్నాయని 108కు ఇబ్బంది ఏర్పడిందని చెప్పగా 108 వాహనాలకు



ఇబ్బంది లేకుండా చూస్తానని చెప్పటంతో ఓ దశలో మానవతారాయ్‌ను రాస్తా రోకో నుండి తీసుకెళ్ళేందుకు ప్రయత్నించగా సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని ఎస్సై హామి ఇవ్వడంతో కొంత సేపు శాంతించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ సంపూర్ణ మద్దతు ప్రకటించి ఆందోళనలో పాల్గొన్నారు.

# దళిత బంధుపై ఎమ్మెల్యేను విమర్శిస్తే ఖబర్దార్

**తుంగతుర్తి 04 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెడితే అది జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అర్ధ రహిత విమర్శలకు దిగడం సిగ్గుచేటని దళిత బంధు పథకం లబ్దిదారులు చెరుకు పరమేష్, తడకమల్ల రవికుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరలన సమావేశంలో మాట్లాడుతూ దళిత బంధు పథకంపై స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను విమర్శిస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్స రాలైన దళితులు ఆర్థిక అభివృద్ధి కోసం ఎవరు చేయని సహసాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దళితుల కోసం దళిత బంధు పథకం కింద పది లక్షలు కేటాయించడం పట్ల దళితులు సంతోషంగా ఉన్నారని అన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులను అభివృద్ధి చేస్తున్న తరుణంలో కావాలని ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యేను అబాసుపాలు చేయడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. తిరుమలగిరి పైలెట్ ప్రాజెక్టుపై అవినీతికి పాల్పడ్డారని విమర్శించడం సిగ్గు చేటని అన్నారు. తుంగతుర్తిలో మొట్టమొదటిసారిగా 26 కుటుంబాలు దళిత బంధు లబ్దిదారులుగా రాగా 10 లక్షల రూపాయలతో వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. మూడోసారి ముచ్చటగా గాదరి కిషోర్‌కుమార్‌ను దళితులంతా కలిసి అధిక మెజార్టీతో గెలుపొందేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లేపాక వెంకన్న, బొంకూరి శ్యాంసుందర్, బొంకూరి భిక్షం, జలందర్, వెంకన్న, రమేష్, విమల, శ్రీకాంత్ తదితర లబ్దిదారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం 67 రోజులు పూర్తి



**వైరా, మే04,ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం 67 రోజులు పూర్తయింది. 67వ రోజున ధాతలు తాతా నిర్మల, వెంకటేశ్వరరావు దంపతులు కీర్తిశేషులు బండి అనంతరామయ్య 2వ వర్ధంతి సందర్భంగా వారి కూతుళ్ళు, అల్లుళ్ళు మీల్స్ ఆన్ వీల్స్ ఉచిత అల్పాహారంను తాటిపూడి గ్రామం నుండి రామాలయం గుడి దగ్గర ఉచిత అల్పాహారం అందించారు. అనంతరం తాతా నిర్మల మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు బాగున్నాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, రీజన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, ఉడతాశ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమ్మెకు నాయకుల సంఘీభావం



**తల్లాడ, మే 4, ప్రభాతవార్త**

జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గత వారం రోజుల నుండి చేస్తున్న సమ్మెకు మద్దతుగా టీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన శిబిరంలో నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తి, దుండేటి వీరారెడ్డి, కలకొడిమ సొసైటి చైర్మన్ దిరిశాల నరసింహారావు, సర్పంచ్‌లు ఆదూరి దాసూరావు, బండారు ఏడుకొండలు, వేమిశెట్టి నాగన్న, కొమ్మినేని వెంకటేశ్వర్లు, సరికొండఅప్పలరాజు,తవిడిశెట్టియుగంధర్ సంఘీభావం తెలిపారు.

## ముద్దునూరులో కంటి వెలుగ

**తల్లాడ, మే 4, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలో కంటి వైద్య శిబిరాన్ని వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు ప్రారంభించారు. గురువారం ముద్దునూరు గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కుర్నవల్లి సొసైటి చైర్మన్ అయిలూరి ప్రదీప్‌రెడ్డి, భద్రరాజు కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్‌చందర్, ఎంపిటిసి ఆదూరి వెంకటేశ్వర్లు, నల్లమోతు రామారావు, గుమ్మడి సాంబశివరావు, కట్టముడి శ్రీను, ఇనపనూరి అంబ్కేర్ పాల్గొన్నారు.

## తల్లాడలో జలగం జయంతి వేడుకలు

**తల్లాడ, ప్రభాతవార్త**



దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 101వ జయంతి గురువారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. దగ్గుల రఘుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో జలగం కుటుంబానికి విశిష్ఠ స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, ఎర్రి కృష్ణారావు, షేక్ జమాల్, కంచెపోగు వెంకటేశ్వర్లు, శ్రీను, కావూరి వెంకటేశ్వర్లు, కంచసాని వెంకటేశ్వర్లు, రామారావు పాల్గొన్నారు.

## కేటిఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
కేటిఆర్ నేడు వరంగల్ పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హనుమకొండ కలెక్టర్లు, సీపీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో హనుమకొండలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్. అనంతరం రేపు కేటిఆర్ చేతుల మీదుగా జరుగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రదేశాలను, బహిరంగ సభ స్థలమును మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌ల ఆధ్వర్యంలో పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్లు, సీపీ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





## ములుగులో మే 9న టిడిపి మినీ మహానాడు

**హాజరుకానున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షులు జ్ఞానేశ్వర్**
**టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలి**
**టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ ధరావత్ దేవా నాయక్**

ములుగు, మే 4, ప్రభాతవార్త :
టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో తెలుగు దేశం పార్టీ ఆధ ్వర్యంలో ఈ నెల 4న మీనీ మహానాడు కార్యక్రమం జరుపుతున్నట్లు టిడిపి ములుగు నియోజకవర్గ ఇంచార్జీ ధరావత్ దేవా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్త తో ప్రత్యేకంగా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా సాటిచెప్పి తెలుగు వారి ఆత్మగౌరవానికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీ రామారావు అని ఆయన అన్నారు. నిరుపదల కూడు, గూడు, గుడ్డ అనే లక్ష్యంతో 1982 టిడిపిని స్థాపించి, తొమ్మిది నెలల



కాలంలో 1983 లో భారీ మెజార్టీతో గెలుపొందారని ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం రెండు రూపాయల కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టి నిరుపేదల ఆకలి తీర్చారని, 50 రూపాయల పెన్షన్, ఇళ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు పెంకుటిల్లు ఇచ్చాడని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పథకాలు ప్రజల్లో ఉన్నాయని ఆయన వివరించారు. ఈ మినీ మహానాడు కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే మినీ మహానాడు కార్యక్రమానికి టిడిపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని దేవా నాయక్ పిలుపునిచా ్చరు.

## నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలి




ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:
ఈ నెల 8న హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ప్రియాంకా గాంధీ పాల్గొని నిరుద్యోగ జంగ్ సైరన్‌ను విజయవంతం చేయాలని హనుమకొండ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హన్మకొండ జిల్లాలో అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించాలని హన్మకొండ కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన ప్రియతమ నేత ప్రియాంకగాంధీ ఈ నెల 8న హైదరాబాద్, సరూర్ నగర్‌లో పాల్గొనే నిరుద్యోగ జంగ్ సైరన్ సభను విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఈ విధానం తెలంగాణ మోడలా, ఉద్యోగులు ఇవ్వకపోతే నిరుద్యోగలకు బృతి ఇస్తా మంటూ 2018 ఎన్నికలకు ముందు హామి ఇచ్చి అధికారంలోకి వచ్చారని.. వారు చెప్పిన ప్రకారం ఈ 51 నెలలకుగాను ఒక్కో నిరుద్యోగికి రూ.1.60 లక్షల నిరుద్యోగ బృతి ఈ ప్రభుత్వం బాకి ఉందని. రాష్ట్రంలోని 30లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగాలెందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. అందుకే ఈ నెల 8న జరిగే నిరుద్యోగ సైరన్ సభకు వేలాది మంది తరలిరావాలని పిలుపునిచ్చారు. హన్మకొండ జిల్లాలో అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల నష్టపరిహారం అందించాలని హన్మకొండ కలెక్టర్‌కి వినతిపత్రం అందించారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను వెంటనే సర్వే చేయించి రైతులకు ఎకరాకు రూ.20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని, మార్కెట్ కొనుగోలు కేంద్రాలను తరలించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్లా రాజయ్య, పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాసరావు, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వర్దన్నపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్‌సి డిపార్టుమెంట్ చైర్మన్ డా. పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా ఐఎన్‌టియూసి చైర్మన్ కూర వెంకట్, జిల్లా ఏఐయూడబ్ల్యూఈసీ అధ్యక్షురాలు గుంటి స్వప్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌటం రవీందర్, మేకల ఉపేందర్, మహమ్మద్ అంకూష్, నాగపూరి లలిత, నల్ల సత్యనారాయణ, బండారి జనార్ధన్‌గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్‌యాదవ్, అంబేద్కర్ రాజు, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ బ్యానర్లు జెండాలతో నగరం అందాన్ని కోల్పోతుంది

**కార్పొరేషన్ అధికారులు పార దర్శకంగా విధులు నిర్వహించాలి**
**గులాబీ పార్టీ కోసం గులాంగిరి చేయాల్సిన అవసంరం లేదు**
**వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు**

వరంగల్ ప్రభాతవార్త మే 04:
అధికార బిఆరెస్ పార్టీ బ్యానర్లతో జెండాలతో నగరం సుదరీకరణ రూపు రేఖలు మారుతున్నాయని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ పతీష్ బాబు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు తూర్పు బిజెపి శ్రేణులతో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ అధికార పార్టీ బ్యానర్లకు కావలి కాస్తూ ప్రతిపక్షాల బ్యానర్లు అదే పనిగా తొలగించడం పక్షపాతం అన్నారు. బిఆరెస్ బ్యానర్తు జెండాలు కట్టి రెండు వారాలు దగ్గరకు వస్తున్నా ఇప్పటికి తొలగొంచడం లేదని అన్నారు. ఇకటి రెండు రోజుల్లో అన్ని పార్టీల బ్యానర్లు జెండాలు తొలగించి నట్లే అధికార పార్టీ జెండాలు తొలగించాలని అన్నారు. ఎక్కుడ చుసిన బిఆరెస్ బ్యానర్లు జెండాలు ఉండడంతో వాహన ధారులు. వచ్చిపోయే క్రమంలో చూస్తూ ప్రమాదాలు జరుగుతున్నా యని అన్నారు. కారు పార్టీ కార్యకర్తల్లాగా మున్సిపల్ అధికారులు వ్యవహారిచ కుండా పారాధర్శకంగ వ్యవహారించాలని లేకుంటే పార్టీ పక్షాన పెద్ద ఎత్తున కార్పరేషన్ ముట్టడి చేయాల్సి వస్తుందని హెచ్చరిచారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు, బైరి శ్యామ్ సుందర్, భాకం హరి శంకర్, వన్నాల వెంకటరమణ, ముంద్రాతి వెంకటేశ్వర్లు, ఆడెపు వెంకటేష్, మదాసు రాజు, అపురూప రజినిష్ నేత, ఒంటెల ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం



పాలకుర్తి, మే4 ప్రభాతవార్త :
పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం నరసింహ జయంతి సందర్భంగా నరసింహస్వామికి ప్రత్యేక అభిషేకం, సహస్రనామార్చన నిర్వహించారు. చండికా అమ్మవారి ఆలయంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య మహా వైభవోపేతంగా జరిగింది. భక్తులు ఈ కళ్యాణోత్సవంలో పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, చైర్మన్ రామచంద్రయ్యశర్మ, అర్చకులు దేవగిరి రామన్న, లక్ష్మన్న, డీవీఆర్.శర్మ, అనిల్‌కుమారన, నాగరాజు, ఆలయ ధర్మకర్తలు, అధికారులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

## కాల్‌డైవర్షన్ యాక్టివెట్‌తో జాగ్రత్త

**-జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్**

మహబూబాబాద్, మే4, ప్రభాతవార్త



సైబర్ నెరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్తతరహా మోసాలు చేస్తున్నారని బాధితులకు తెలియకుండా వారితోనే కాల్‌డైవర్సన్ యాక్టివేట్ చేయిస్తూ వారి వాట్సప్ తమ ఆదీనంలోకి తీసుకొని డబ్బులు పంపమని కోరుతూ సైబర్‌నేరాలకు పాల్పడుతున్నారని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. సైబర్ నెరగాళ్ల బాధితులకు సర్వీస్ సెంటర్ నుండి మాట్లాడుతున్నామంటూ పరిచయం చేసుకొని సైబరన నెరగాళ్ల మీ సర్వీస్‌లో ఇబ్బందిపై కాల్‌సెంటర్‌కు పిర్యాదు చేశారా అని అడుగుతూ బాధితులు అలాంటి పిర్యాదు ఏమి చేయలేదని చెప్పిన వెంటనే సైబర్ నేరగాళ్ల తమ రికార్డుల్లో పిర్యాదు నమోదై ఉందని దానిని క్లోస్‌చేయాలంటే వెంటనే 401 ద్వారా 59842 అనే నెంబర్‌ను జోడించి డయల్ చేయాలని సూచిస్తాడని తెలిపారు. తద్వారా మీ వాట్సప్ నుండి కాల్‌లిస్ట్ ద్వారా ఫొన్‌పే లేదా గుగుల్‌పే ద్వారా ఫెక్ నెంబర్‌కు డబ్బులు పంపాలని ఇలా కొత్తతరహా మోసాలతో సైబర్ నేరాలు జరుగుతున్నాయన్నారు. ప్రజలు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుండి ఫొన్‌కాల్స్ వస్తే ఎవరిని నమ్మకూడదని అన్నారు.

## ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ డిమాండ్**

వేలేరు ప్రభాతవార్త మే 04:
రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యం వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య గురువారం డిమాండ్ చేసారు, ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అధికారులు, ప్రజా ప్రతినిధిలు గ్రామాలలో పర్యటించి వారికి నష్టపరిహారం గురించి మాట్లాడిన సందర్భాలు లేవు. అపారమైన నష్టానికి రైతాంగం లబోదిబోమని మొత్తుకున్న ప్రజాప్రతినిధులు ఇంతవరకు నష్టపరిహారం గురించి అడపాదడపా కంటి తుడుపు చర్యగా జరగుతున్నాయి. కానీ శాశ్వత హామీలు ఇవ్వడం లేదు కాబట్టి తడిసిన ధాన్యాన్ని అన్ని రకాల ధాన్యాలను రైతుల వద్దకు వెళ్ల కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. ప్రతి ఎకరానికి 20000 రూపాయలు నష్టపరిహరం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నాల సమ్మయ్య, ఒపిడియార్ ప్రజాస్వామ్మ హక్కుల పరిరక్షణ సంస్థ అధ్యక్షులు మార్క వెంకటయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా బాద్యులు, గ్రామీణ పేదల సంఘం వేలేరు మండల బాద్యులు ఇజగిరి తదితరులు పాల్గొన్నారు,



# రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

### మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన కిసాన్ సెల్ కాంగ్రెస్ బృందం....





చింతకాని, మే 4, ప్రభాతవార్త :

రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని రాష్ట్ర కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకట అన్వేష్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామంలో దెబ్బతిన్న వరి పంటను మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అన్వేష్‌రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర మొత్తంలో 6లక్షల ఎకరాల మొక్కజొన్న సాగు చేస్తే ఒక్క ఖమ్మం జిల్లాలోనే ఒక లక్ష ఎకరాలు సాగు చేయటం జరిగిందని ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఒక్కో జిల్లాలో పంట వచ్చే సమయం ఆయా జిల్లాల పంట వేసే సమయాన్ని బట్టి ఉంటుందని, ఇది ప్రభుత్వానికి తెలియదా...? అని ఆయన అన్నారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ. 10వేలు నష్టపరిహారం చెల్లిస్తానన్న ప్రభుత్వం ఇంత వరకు ఆ నష్టపరిహారం ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. మొక్కజొన్న పంటకు మద్దతు ధర మొదట్లో 2400 ఉండేదని ప్రస్తుతం 1400లకు పడిపోయిందని, దీని దళారులు చేతివాటంగా మలుచుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వాలు కేవలం ప్రకటనలు మాత్రమే చేస్తుందని అవి అమలు కావడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి గాలి మోటర్‌లో వచ్చి హామీలు ఇచ్చి వెళ్ళటమే జరుగుతుంది తప్ప.... ఆచరణకు నోచుకోలేదని ఆయన దుయ్యబట్టారు. రైతులను వ్యవసాయం నుండి దూరం చేయటానికి బీజేపీ బీఆర్ఎస్ కలిసి ఆడుతున్న నాటకాల్లో భాగమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అని ఆయన కొనియాడారు. కేంద్రంలో బీజేపీకి తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు కేసీఆర్ మద్దతు తెలియజేయడం జరిగిందని, ఈ ప్రభుత్వ విధానాల వలనే రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పంట నష్టం కూడా వెంటనే విడుదల చేయాలని, ఆయా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రరసాద్, టీపీసీసీ సభ్యులు మధిర ఇన్‌చార్జీ వడ్డే నారాయణరావు, కిసాన్ సెల్ ఖమ్మం ఇన్‌చార్జీ ముద్దునూరి మధుసూదన్‌రెడ్డి, దాసరి డానియేల్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరబాబు ఆ పార్టీ మండల అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, నాయకులు కూరపాటి కిషోర్, మల్లెల అజయ్, ఆర్ కె ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఏడోరోజు కొనసాగిన కార్యదర్శుల దీక్షలు



మధిరటౌన్,మే5ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై సమ్మెబాట పట్టిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె, నిరసనదీక్షలు ఏడవరోజు గురువారం కొనసాగాయి. రాష్ట్రప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులను రెగ్యూలరైజ్ చేసేందుకు సుముఖతను వ్యక్తంచేసిన క్రమంలో న్యాయబద్దంగా తమకు జరుగాల్సిన రెగ్యూలరైజేషన్ విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందోనని జూ.కార్యదర్శులు ఆవేదన వ్యక్తంచేసారు. తక్షణమే ప్రభుత్వం తమపట్ల సానుకూల దృష్టితో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మండల గ్రామపంచాయితీ కార్యదర్శులు కోరారు.

# ప్రభుత్వం పంటలునష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### -వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి-రాష్ట్ర కిసాన్‌సెల్ అధ్యక్షుడు 'సుంకట',మల్లునందిని డిమాండ్



మధిర,మే4ప్రభాతవార్త

రాష్ట్రంలో అకాలవర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగాన్ని అదుకుంటామన్న ప్రభుత్వహామీని తక్షణమే అమలుచేయాలని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రకిసాన్‌సెల్ అధ్యక్షుడు సుంకటఅన్వేష్‌రెడ్డి, మహిళాకాంగ్రెస్‌రాష్ట్రనాయకు రాలు మల్లునందిని డిమాండ్‌చేసారు. గురువారం మధిర మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో ఇటీవలి కురిసిన అకాలవర్షాలకు తడిసిన ధాన్యం పంటలను,కళ్ళాలలో అరబోసిన ధాన్యాన్ని కిసాన్‌సెల్ బృందం సభ్యులతో కలిసి వారు పరిశీలించారు. ఈసందర్భంగా పలువురు రైతులతో పంటనష్టాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల ఎకరాలలో మొక్క జొన్నను సాగుచేసారని,దీనిలో ఖమ్మంజిల్లాలోనే 1లక్ష ఎకరాలు ఉన్నాయని, అకాలవర్షాలకు అధికబాగం పంటనష్టంజరిగిందన్నారు. అలాగే ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వరిపంటకూడా తడిసిరైతులకు కన్నీటిని మిగిల్చిందన్నారు. రైతాంగాన్ని అదుకుంటామని గాలిమోటర్లో వచ్చిన సిఎం కెసిఆర్ పంటలను పరిశీలించి సాయంత్రంలోగా పరిహారాన్ని విడుదల చేస్తానని ఇచ్చిన హామీ రెండోనెలవస్తున్నా అడుగు ముందుకు పడలేదన్నారు. పంటనష్టం అంచనాల్లో అధికారులు చేస్తున్న సర్వేలు, రూపొందిస్తున్న నివేదికలు రైతన్నలను ఆదుకునేవిగా లేకపోగా, వారిని అవమానించేవిధంగా మారుతున్నాయన్నారు. పటిష్టమైన యంత్రాంగం ఉన్నప్పటికీ రైతులకు జరిగిన నష్టాన్ని అంచనావేయలేని దౌర్భాగ్య దుస్థితి నెలకొన్నదని,ఇది ప్రభుత్వం,సిఎం చేసేఅమలుకాని హామీలకు, మాయమాటలకు నిదర్శనంగా మారాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పరిహారాన్ని ఎకరాల చొప్పున చెల్లింపులు చేయాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి తక్షణమే తడిసిన మొక్కజొన్న, వరిపంటలను కొనుగోలుచేయాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌కమిటి అధ్యక్షుడు పువ్వాళ్ళదుర్గాప్రసాద్, టిపిసిసి సభ్యుడు వడ్డేనారాయణ, మద్దునూరి మధుసూదన్,దాసరిడానియేల్,మండలకమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, దుంప వెంకటేశ్వరరెడ్డి, బాలరాజు, అద్దంకిరవి, కర్నాటి రామారావు,అయిలూరిసత్యనారాయణరెడ్డి తదితరులున్నారు.

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

మధిరటౌన్,మే4ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 13వవార్డులో గురువారం కంటివెలుగుశిబిరాన్ని జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్,మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత,కౌన్సిలర్ బిక్కిఅనిత ప్రారంభించారు. వార్డు పరిధిలోని ప్రజలు ఈశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సొసైటిఛైర్మన్ బిక్కిప్రసాద్,పలువురు నాయకులు వైద్యఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా భక్తాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ

మధిర,మే4ప్రభాతవార్త



మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన భక్తాంజనేయ స్వామివారి ఆలయంలో ధ్వజస్థంబ, విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలను గురువారం నిర్వహించారు. గడిచిన ఐదురోజులుగా ఆలయ ప్రాంగణంలో ప్రతిష్ఠాపనామహోత్సవాలను పురస్కరించుకుని రుత్విక్‌లతో హోమాలు పూజలు నిర్వహిస్తున్నారు. చివరిరోజు గురువారం జరిగిన ప్రతిష్ఠాపన కార్యక్రమంలో జిల్లాపరిషత్‌ఛైర్మన్‌లింగాలకమల్‌రాజ్ దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బాగంగా మహాన్నదాన వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. పెద్దఎత్తున భక్తులు ఈకార్యక్రమాలకు హాజరై పూజలు నిర్వహించారు.

## బీఎస్పీ తెలంగాణ భరోసా సభ ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ



కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:

బీఎస్పీ తెలంగాణ భరోసా సభ విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను కామేపల్లిలో గురువారం ఆవిష్కరించారు. సామాజిక పరివర్తన, అణచివేత, దొరల పాలన నుండి విముక్తి, బహుజన రాజ్యాధికారం కొరకు బీఎస్పీ ఆధ్వర్యంలో తెలంగాణ భరోసా సభ ఈనెల 7వ,తేదీన విద్యార్ధి అమరుల ప్రాంగణం, సరూర్‌నగర్, హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బ మాయావతి విచ్చేయనున్నారు. మండల అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ చేతుల మీదుగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ప్రతాప్ మాట్లాడుతూ ఇది తెలంగాణ ప్రజల భరోసా సభ, బహుజనుల ఆత్మగౌరవ సభ అని అన్నారు. ఎస్‌సీ,ఎస్‌టి, బీసీ మైనార్టీలు, అగ్రవర్ణాలలోని పేదలు అందరూ బహుజనులే, బహుజనుల రాజ్యం వచ్చినప్పుడు మన బ్రతుకులు మారుతాయన్నారు. అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గం నుండి 2000మందికి పైగా సభకు హాజరు అవుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో బహుజన రాజ్యం వచ్చి తీరుతుందని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందరికీ విద్యా, వైద్యం ఉచితంగా ఉన్నత ప్రమాణాలతో అందిస్తూ, ఉపాధి కల్పనే ప్రథమ ఏజెండాగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, గార్ల మండల అధ్యక్షులు అజ్మీరా వెంకన్న,మండల నాయకులు కృపమ్మ, మేరీ, వీరబాబు, హైమావతి, వీరభద్రమ్మ, వెంకన్న, లక్ష్మీ, చంద్రశేఖర్, విజయ, గోపి, సురేష్, శ్రీకాంత్, బిక్షం, పిచ్చయ్య, పాల్గొన్నారు.

## గ్రామాల్లో సేవలకు అంతరాయం

### అవస్థలు పడుతున్న ప్రజలు

కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:



జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మె బాట పట్టడంతో గ్రామాల్లో సేవలకు అంతరాయం ఏర్పడింది. రోజువారీ కార్యకలాపాలు ఎక్కడవి అక్కడే నిలిచిపోయాయి. పంచాయితీ కార్యదర్శుల కార్యాలయాలకు తాళాలు పడ్డాయి. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, ఇతర డిమాండ్లతో జెపీఎస్‌లు నిరవధిక సమ్మె చేపట్టిన విషం విధితమే. కామేపల్లి మండలంలో 24 పంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులతోపాటు జిల్లా వ్యాప్తంగా 445 మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. తక్షణమే ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి సమ్మెను విరమింపజేసి అవస్థలను నివారించాలని ప్రజలు ముక్తకఠంతో కోరుతున్నారు.

## సాయిబాబా మందిరంలో కార్యదర్శులు ప్రత్యేక పూజలు

**కామేపల్లి, మే 4 ప్రభాతవార్త :** కామేపల్లి సాయిబాబా మందిరంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల జేపీఎస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాము చేస్తున్న నిరవధిక సమ్మె విజయవతం కావాలని, ప్రతి ఒక్క జేపీఎస్, ఓపీఎస్ రెగ్యులరైజేషన్ కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జి.నెహ్రూ, బి.రవికుమార్, పెండ్ర అనిల్‌కుమార్, ధరావత్ చరణ్, లకావత్ మోహన్ బాబు, ఎల్.రాజేష్, హట్కర్ పార్వతి, కె.కోటేశ్వరరావు, మల్లాది భాస్కర్, ఎం.సురేష్,బి.అనురాధ,భార్గవి తేజ,ఎం. రాజ్‌కుమార్, డి.రమేష్, భూక్యా వెంకటేష్,వై.విజయ,ఎల్. సురేష్,బి.అనిల్‌కుమార్, వి.రవికుమార్,ఎం.రవికుమార్,ఎన్.రవికుమార్,టి.రమేష్ పాల్గొన్నారు.




# హామీని అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

**- దీక్షల శిబిరంలో సాబీర్‌పాషా**

కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:

అసెంబ్లీ సాక్షిగా గ్రామ పంచాయతీల జూనియర్ కార్యదర్శులను క్రమబద్ధీకరిస్తానని ఇచ్చిన హామీని అమలు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తన చిత్తశుద్దిని నిరూపించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులు చేపట్టిన దీక్షల శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి కమ్యూనిస్టు పార్టీ, ఏఐటీయూసీ పక్షాన సంఘీభావం తెలిపారు. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పే స్కేలు ప్రకటించాలని పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న డిమాండ్ న్యాయమైందని, వారం రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రూపాల్లో తమ నిరసనలు తెలుపుతున్నారని ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీపీఐ, ఏఐటీయూసీ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. నాలుగేళ్లుగా పంచాయతీ జూనియర్ కార్యదర్శులతో ఊడిగం చేయించుకున్న ప్రభుత్వం వారి సమస్యలను, డిమాండ్లను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు.



## వేసవి క్రీడా శిబిరాల ద్వారా మంచి క్రీడాకారులుగా ఎదగాలి



కొత్తగూడెం స్పోర్ట్స్, మే 4 - ప్రభాతవార్త:

వేసవి క్రీడా శిబిరాల ద్వారా మంచి క్రీడాకారులుగా ఎదగాలని మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ పర్యవేక్షణలో కొత్తగూడెం శ్రీ ఇంక్లైన్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 14 సంవత్సరాల్లోపు బాలబాలికల రెజ్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని శ్రీ ఇంక్లైన్ సర్పంచ్ ఆంగోత్ మోతి, టీబీజీకేఎస్ 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణతో కలిసి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్యాంపు ఇంచార్జి కాశీహుస్సేన్, ఎంపీటీసీ బోడా శారద, క్రీడా సంఘాల ప్రతినిధులు, సీనియర్ కరాటే మాస్టర్ ఆదినారాయణ, ఇనిగాల మొగిలి, కృష్ణ, నిహారిక, కృష్ణారావులు పాల్గొన్నారు.

# ఎక్కడ కష్టం ఉంటే అక్కడ వనమా అని మరోసారి నిరూపించుకున్నారు

**- బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే వనమా**



కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 4 - ప్రభాతవార్త:

ప్రజలకు ఎక్కడ కష్టం వచ్చిందో వెంటనే తెలుసుకొని అక్కడ ప్రత్యక్షమై వారి కష్టాలను తొలగిస్తున్నారు నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు. గణేష్ టెంపుల్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుంచి ప్రగతినగర్ వరకు రోడ్డు డివైడింగ్‌లో ఇల్లు కోల్పోతున్న బాధితుల గోడు విని చెలించిపోయిన ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు వారిని ఓదార్చారు. వెంటనే ఘటనా స్థలంలో బాధితులను ఓదార్చి 40 అడుగుల నుంచి 30 అడుగులకు రోడ్డు వెడల్పును తగ్గించి బాధితులకు వెన్నంటే నిలిచారు. దీంతో ప్రజలు జై వనమా... జైజై వనమా అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు బండి నరసింహారావు, బీఆర్‌ఎస్ నాయకులు మసూద్, మాదా శ్రీరాములు, క్లాసిక్ దుర్గ, రావి రాంబాబు, యూసుఫ్, పూర్ణ, వాణి రెడ్డి, చల్లా శకుంతల, చల్లా భాస్కర్, అజయ్, ఐకి సత్యనారాయణ, బూసి, కూసపాటి శ్రీను, గాయత్రి, నక్కా సృజన, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి

కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ జూనియర్ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలని, వారి సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు ఆమె సంఘీభావం తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి అయోమయ నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతుందని, భద్రత లేని జీవితాలు పర్మినెంట్ లేని జీతాలు అభద్రత భావాలతో నలిగిపోతున్నారని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రిక్రూట్‌మెంట్ చేసి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగోల్ శ్రీలక్ష్మీ, పందాల సరిత, రాజేశ్వరి, గౌరీ తదితరులు పాల్గొన్నారు.



# సివిల్ జీఎంను కలిసిన ఏఐటీయూసీ నాయకులు

కొత్తగూడెం, మే 4 - ప్రభాతవార్త:

సింగరేణి ప్రధాన కార్యాలయంలో జీఎం సివిల్‌గా సూర్యనారాయణ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. కొత్తగూడెం ఏరియా, భూపాలపల్లి ఏరియా, రామగుండం ఏరియాల్లో పనిచేసి ఉద్యోన్నతి పొందారని అన్నారు. కార్మికుల క్వార్టర్లలో సౌకర్యవంతంగా, మంచినీటి సమస్యలు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వంగా వెంకట్, రాజేంద్రప్రసాద్, క్రిష్టఫర్, రమణమూర్తి, నాగయ్య, రాము, శ్రీనివాస్, హనుమంతరావులు పాల్గొన్నారు.



## ఎస్‌బీఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ సెంటర్ ధరఖాస్తులు ఆహ్వానం

ఇల్లెందు రూరల్, మే 4 - ప్రభాతవార్త:

ఇల్లెందు మండలంలోని చల్ల సముద్రం గ్రామ పంచాయతీలోని ముకుందాపురం ఎస్‌బీఐలో కస్టమర్ సర్వీస్ పాయింట్ ఏర్పాటుకు నిరుద్యోగులు ధరఖాస్తులు చేసుకోవాలని సీఎస్‌సీ జిల్లా మేనేజర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగ యువత ధరఖాస్తు కోసం 7217790927 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఘన స్వాగతం



చుంచుపల్లి, మే 4 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర పంచయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ భద్రాచలం టూరిజం గెస్ట్ హౌస్‌లో వెంకటేశ్వర కాలనీ సర్పంచ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రతన్ నాయక్, ధనాబాద్ సర్పంచ్ బానోత్ రాందాస్ నాయక్, దిశా కమిటీ డైరెక్టర్ లకావత్ వెంకటేశ్వర్లు, బానోత్ శ్రీనివాస్, సంపత్, మాలోత్ శ్రీను పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ సెక్రెటరీల సమ్మెకు పీఆర్‌టియు-టీయు సంఘీభావం

ఎర్రుపాలెం ప్రభాతవార్త:



తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎండీఓ ఆఫీస్ ప్రక్కన సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ సెక్రటరీలను గురువారం పీఆర్‌టియు-టీఎస్ ఎర్రుపాలెం మండల శాఖ ఆధ్వర్యంలో పీఆర్‌టియు మండల, జిల్లా, రాష్ట్ర బాధ్యులు కలుసుకుని వారి సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగరావు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ సెక్రటరీలు నియామకమై 4 సంవత్సరాలు గడుస్తున్నా వారిని రెగ్యులర్ చేయకపోవడం శోచనీయమని, రెండు సంవత్సరాల అనంతరం రెగ్యులర్ చేయాల్సి ఉండగా చేయక పోవడం ప్రభుత్వం మాట తప్పడమే అవుతుందని, తక్షణమే రాష్ట్ర వ్యాప్తంగా రెగ్యులర్ చేసి ప్రభుత్వ ఉద్యోగులకు కల్పిస్తున్న అన్ని రకాల రాయితీలను వారికి కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా వాళ్ళతో పని చేయిఉత్త కనీసం సాధారణ సెలవులు కూడా వారు పెట్టుకునే వీలు కల్పించకపోవడం వారితో వెట్టి చాకిరీ చేయించడం అవుతుందని చిది చాలా బాధాకరమని పేర్కొన్నారు. ఓట్ సోర్సింగ్ సెక్రెటరీలను జూనియర్ పంచాయతీ సెక్రటరీలుగా మార్చి వారికి కూడా పే స్కేల్ మంజూరి చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పీఆర్‌టియు అండగా ఉంటుందని పేర్కొన్నారు. సమ్మెకు సంఘీభావం తెలిపిన నాయకులకు పంచాయతీ సెక్రటరీల సంఘబాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మెకు సంఘీభావం ప్రకటించిన వారిలో పీఆర్‌టియు ఎర్రుపాలెం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు ఎస్.సంగిరెడ్డి, పి.బాలకృష్ణ, రాష్ట్ర బాధ్యులు జె.గుర్నాధరెడ్డి, జిల్లా బాధ్యులు ఫిలిఫ్, లింగయ్య, నాయకులు బాబురావు, లక్ష్మారెడ్డి, గిరిబాబు, నాగభూషణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సమ్మెలోను సమాజ సేవ

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



భద్రాద్రికొత్తగూడెం బూర్గంపహాడ్‌లో జరిగే విఓఏలు నిరవధిక సమ్మెలో ఒక హృదయం తలపెట్టిన 49వ క్యాన్సర్ అవగాహన సదస్సు సమ్మె శిబిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమ్మె విఓఏల అధ్యక్షులు ఎన్.శ్రీలక్ష్మి క్యాన్సర్‌పై శిబిరంలో అందరికీ అవగాహన కల్పించారు. క్యాన్సర్ స్లో పాయిజన్ అని దీని ఆదిలోనే కనుక్కోవాలని, దీనికి నిర్మూలన ఒక్కటే మార్గమని అధ్యక్షులు సూచించారు. నలుగురు దృష్టి క్యాన్సర్‌పై మళ్లించే అవగాహన ప్రోగ్రాములు చేస్తున్న ఒక హృదయం సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్‌ని అధ్యక్షులు, దీక్ష శిబిరంలో ఒక హృదయం సంస్థని అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రెసిడెంట్ మిట్ట కంటి సంజీవరెడ్డి, ట్రెజరర్ పొన్నాల కవిత, ఎస్‌కె.కమల్ బి, టీ.పోచమ్మ, పాపారావు, భారతి, సుమలత, ప్రేమలత, సాగరిక, సుభద్ర, శివపార్వతి, ధనలక్ష్మి, పర్జన్, దుర్గా, సుధారాణి, మేరీకుమారి పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన నృసింహ జయంతి సంబరాలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:

పట్టణంలోని శ్రీ అహోబిలమఠంలో గురువారం నృసింహ జయంతిని పురస్కరించుకొని ఉదయం నృషింహయాగం, స్వామివారికి విశేష తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ.. దశావతారాలలో అందమైన సుందర మూర్తి శ్రీ నరసింహా స్వామి అని, మానవ జంతు రూపంతో కలగలసిన అవతారం శ్రీ నృసింహ అవతారమని, ఇంత చక్కటి సుందర రూపాన్ని దర్శించడానికి ముక్కోటి దేవతలే ఎదురు చూస్తారని అన్నారు. ఆనాడు ప్రహ్లాదున్ని కరుణించి హిరణ్య కశిపుని సంహకరించడానికి స్తంభం నుండి ఉద్భవించినటువంటి శ్రీమన్నారాయణనుడి అవతార ఆవిర్భావ ఘట్టాన్ని గురువారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులతో ధన్యత పొందారు. అంతేకాకుండా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా విచ్చేసిన తాళ్లపాక అన్నమాచార్యస్వామి వారి వారసులు, అలానే అర్చక పురోహితులు



వచ్చి ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినటువంటి కృష్ణ చైతన్య స్వామిని అభినందించి వచ్చిన భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో రుషి మహాసేవ వాహిని స్థాపకులు శ్రీధర్ స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న అవార్డు గ్రహీతకు ఘనసన్మానం

భద్రాచలం ప్రభాతవార్త:



ఇటీవల అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి స్టేడియంలో దళిత రత్న అవార్డు అందుకున్న భద్రాచలం పట్టణ భగవాన్ దాస్ కాలనీ వాస్తవ్యులు తిరుమలపల్లి వెంకటేశ్వరరావు భద్రాద్రికొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షుడికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య ఘన సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు దాసరి శేఖర్, కాపుల సూరిబాబు, జెట్టి రాము, గంపల ప్రసాద్, చినిగిర చిట్టీబాబు, మండల అధ్యక్షులు ఉండేటి రవి, దాసు, మద్దెటి జయ, పెన్షనర్లు యూనియన్ భూషణం, ఖాదర్, వెంకటయ్య, పాపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినులపై జరిగే నేరాల గురించి షీటీమ్ ఆధ్వర్యంలో అవగాహన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 4 - ప్రభాతవార్త:



జిల్లా ఎస్పీ వినీత్ ఆదేశాల మేరకు షీటీమ్స్ ఎస్సై రమాదేవి కొత్తగూడెంలోని ప్రియదర్శిని డిగ్రీ కాలేజీలో అమ్మాయిలపై జరిగే నేరాల గురించ ఒక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కాలేజీ విద్యార్థులతో షీటీమ్ ఎస్సై రమాదేవి మాట్లాడుతూ... విద్యార్థినులకు, సైబర్ నేరాలు, ర్యాగింగ్ మొదలగు అంశాలపై విద్యార్థులు మంచి ప్రవర్తనను కలిగి ఉండాలని, క్రమశిక్షణతో మంచి అలవాట్లు నేర్చుకోవాలని, అదే విధంగా బాలికలు ఎల్లవేళలా అప్రమత్తంగా




ఉండాలని, అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, అందరూ సైబర్ నేరాల గురించి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వెంటనే 8712682131కి కాల్ చేసి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ నయీం, యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్, మే4, ప్రభాతవార్త



రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని 18సంవత్సరాలు నిండిన వారందరు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ సిహెచ్ వనాకర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అమర్‌సింగ్‌తండాలో కంటివెలుగు శిభిరాన్ని సర్పంచ్ సురేష్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కంటి వెలుగు జీవితాలకు వెలుగునిస్తుందన్నారు. మన దేహంలో కళ్లు ప్రధానమైనవి వాటిని సున్నితంగా చూసుకోవాలన్నారు. తండాలో మొదటిరోజు 43మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లాద్దాలు వారం రోజుల్లో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో విజయ్‌కుమార్, కృష్ణ, డాక్టర్ సాయికుమార్, మహేష్, మణికంఠ, అనిత, స్వరూప, భారతీబాయి, కమల తదితరులు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలను పారద్రోలాలి

దంతాలపల్లి, మే4, ప్రభాతవార్త

గ్రామీణ ప్రజలు చైతన్యవంతులై మూఢనమ్మకాలను పారద్రోలాలని సిఐ సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ఆగపేట, నిజానపురం గ్రామాలలో రాత్రి పోలీస్ కళాజాతను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎక్కువగా మంత్రాలు, తంత్రాలు అంటూ కొంతమంది ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ఎటువంటి మూడనమ్మకాలను నమ్మవద్దన్నారు. అలాగే గ్రామాల్లో గుడుంబా తయారిని నిర్వహించోద్దని ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా యువత చెడుమార్గాలవైపు వెళ్లకూడదని సూచించారు. కంప్యూటర్ యుగంలో కూడా మూఢనమ్మకాలు నమ్మవద్దని, తొటి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. కళాజాతలో కళాకారులు తమ పాటలతో గ్రామస్థులను చైతన్యపరిచారు. ఈ కళాజాతలో ఎస్సై జగదీశ్వర్, సర్పంచ్ నరేష్, ఇమ్మడి సంధ్యా వెంకటేశ్వర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఐకేపీ వీఓఏల సమస్యలను పరిష్కరించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

ఐకేపీ వీఓఏల న్యాయ బద్ధమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఖానాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెందూర్ ప్రభాకర్ అన్నారు. గురువారం ఇంద్రవెల్లి వెలుగు కార్యాలయం ఎదుట గత 18 రోజులుగా సమ్మె



చేస్తున్న వీఓఏలకు మద్దతుగా నిలిచి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 8 సంవత్సరాలు గడుస్తున్నా వీఓఏల జీతాలు పెంచకపోవడం దురదృష్ణకారమన్నారు. తొమ్మిది రకాల డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో సోమరే నాగోరావ్, దిలీప్, పిరోజ్, సీతారాం, రాహుల్ పాల్గొన్నారు.

# ట్రేడ్ లైసెన్స్ పై సమీక్షా



ఖమ్మం ప్రభాతవార్త:

కమీషనర్ నగర పాకల సంస్థ నందు గురువారం రెవెన్యూ ఇన్స్పెక్టర్స్, బిల్ కలెక్టర్లు, సానిటరీ ఇన్స పెక్టర్‌తో ట్రేడ్ లైసెన్స్ పై సమీక్షా నిర్వహించారు. ఖమ్మం పట్టణంలోని వ్యాపారం చేయు ప్రతి షాప్ తప్పక ట్రేడన లైసెన్స్ తీసుకోవాలని, తీసుకోనివారికి 25% పెనాలిటీ విధించవలెనని తెలిపారు. ఇందుకోసం స్పెషల్ డ్రైవ్‌ను ఏర్పాటు చేయానలి తెలుపుతూ గత సంవత్సరం 3620 మంది షాప్ ట్రేడ్ లైసెన్‌స తీసుకోవడం జరిగిందని, వాటిని వెంటనే రెన్యువల్ చేసుకోవలెనని తెలియజేస్తూ, ట్రేడ్ లైసెన్స్ తీసుకొని వారు వెంటనే ట్రేడ్ లెసైన్స్ తీసుకోవాలని తెలియజేస్తూ, ట్రేడ్ లైసెన్స్ వసూళ్ల కొరకు ప్రత్యేకంగా మొత్తం 6 గ్రూపులు ఏర్పాటు చేసి ఒక్కొక్క గ్రూప్‌లో సానిటరీ ఇన్స్పెక్టర్, ఇద్దరు బిల్ కలెక్టర్లు, ఒక్క కంప్యూటర్ ఆపరేటర్ కలసి వారికీ కేటాయించిన ఏరియాలో అన్ని షాపులకు ట్రేడ్ లైసెన్స్ జారీ చేయవలసినదిగా ఆదేశించనైనది. ప్రతిరోజు ఎన్ని ట్రేడ్ లైసెన్స్ జారీ చేసినది ఆఫీసులో రిపోర్ట్ చేయాలని, ట్రేడ్ లైసెన్స్ జారీలో ఎవరైనా నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోబడునని తెలిపారు. ఇందుకోసం పట్టణ జ్రల అవగాహన, ప్రచారం నిమిత్తం ఆటో ద్వారా అందరికీ తెలియునట్లు, మున్సిపల్ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయాలనీ తెలిపారు. ఈ సమావేశంలో ట్రేనేడ్ కలెక్టర్ రాధికా గుప్తా, రెవెన్యూ ఆఫీసర్ జి.శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్, సానిటరీ ఇన్స్పెక్టర్స్, బిల్ కలెక్టర్స్ పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాలకు ముందస్తు చర్యలు: నగర మేయర్

ఖమ్మం ప్రభాతవార్త:

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 21వ డివిజన్ పాత కబేలా ప్రాంతం నందు నాలా పూడికతీత పనులు ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ సాధారణ నిధుల నుండి 12 లక్షల వ్యయంతో 14, 15, 20, 21 డివిజన్లలోని లకారం చెరువు కింద ప్రాంతం నుండి గంగమ్మగుడి, అల్లిపురం కొత్తగూడెం వరకు మురికి కాలువ పూడిక పనులను జరుగుతాయని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాప్రభావం వల్ల, రాబోయే వర్షాకాలం దృశ్య ఈ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా మూడో డివిజన్ బల్లేపల్లి ఖానాపురం, చైతన్యనగర్ నుండి వర్షాకాంలో వచ్చే వరదల వలన చుట్టుపక్కల లోతట్టు ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ముందస్తుగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పై ఎత్తున ఉన్న డివిజన్‌లో కూడా పూడిక, గుర్రపు డెక్క తొలగింపు పనులు త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాఉట సుడా చైర్మన్ బచ్చు, విజయకుమార్ స్థానిక కార్పొరేటర్, ఆ3ళ్ల నిరీష అంజిరెడ్డి, బిక్కసాని ప్రశాంత లక్ష్మి జస్వంత్, డిఈ ధరణి కమార్, ఏఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలు అభివృద్ధికి, ప్రభుత్వం ప్రాధాన్యత

**-దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన పీఆర్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్‌సుల్తానియా**

**-దుమ్ముగూడెం, తూరుబాక గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు పరిశీలన**

**-తూరుబాక గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి రూ.20లక్షలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి తగిన ప్రాధాన్యతను ఇచ్చిపలు అభివృద్ధి పనులను చేపట్టిందని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవెలప్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరి సందీప్‌కుమార్ సుల్తానియా అన్నారు. దుమ్ముగూడెం మండలంలోని తూరుబాక దుమ్ముగూడెం గ్రామపంచాయతీలలో పలు అభివృద్ధిలలో గురువారం పర్యటించి పలు అబివృద్ధి పనులను ఆయన పర్యటించారు. తొలుత తూరుబాక గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామపంచాయతీల ద్వారా చేపట్టిన డంపింగ్‌యార్డ్, వైకుంఠదామం, పల్లె ప్రకృతివనాలు, నర్సరీ తదితర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు సక్రమంగా ఖర్చు చేసి అభివృద్ధి పనులను ఏ విధంగా చేపడుతున్నారో అని గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా చందును అడిగి





తెలుసుకున్నారు. అనంతరం తూరుబాక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అనేక అభివృద్ధి పనులు చేపట్టిందని, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు పేరుతో పల్లెలు పచ్చగా ఉండాలనే ఉద్దేశ్యంతో అభివృద్ధి పనులు చేసిందని ఆయన గుర్తుచేశారు. ఇంటింటికి ఆరు మొక్కలు పంపిణీ చేసిందని, గ్రామపంచాయతీలలో డంపింగ్‌షెడ్‌లు, వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలను నిర్మించి ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించిందని ఆయన తెలిపారు. తూరుబాక గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా చందు, ప్రిన్సిపల్ సెక్రటరి దృష్టికి కొన్ని సమస్యలను తీసుకుని వెళ్ళారు. పంచాయతీ కార్యాలయానికి నూతన భవనాన్ని మంజూరు చేయాలని, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, లైబ్రరీని నిర్మించాలని, సీసీ రోడ్లు నిర్మించాలని ఆయన దృష్టికి తీసుకువెళ్ళగా, తూరుబాక గ్రామపంచాయతీ కార్యాలయానికి నూతన భవన నిర్మాణం కొరకు రూ.20లక్షల నిదులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మిగతా సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని, ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం దుమ్ముగూడెం గ్రామంలోని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మించిన పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు. దుమ్ముగూడెం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. తూరుబాక గ్రామంలోని వైకుంఠదామానికి డంపింగ్ షెడ్‌కు వెళ్ళుటకు ఆర్ అండ్ బీ రహదారి నుండి 50 మీటర్ల పొడువునా సీసీ రోడ్డును నిర్మించాలని, అందుకు నిదులు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అనుదీప్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ కమీషనర్ హనుమంత్, డిప్యూటీ కమీషనర్‌లు రవీందర్, రామారావు, వెసిలి, డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, డీపీవో లక్ష్మీకాంత్, సీఈవో విద్యలత, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో ముత్యాలరావు, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసులక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్‌లో ఆసక్తిగా పాల్గొన్న క్రీడాకారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కే.వీ.ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో రెండవ రోజుపలు క్రికెట్ టీములు పాల్గొన్నారు. మొదటి మ్యాచ్ మారాయిగూడెం వర్సెస్ బూరుగువాయ టీములు తలపడగా మారాయిగూడెం టీం విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో నారాయణరావుపేట, కొత్తూరు టీం తలపడగా కొత్తూరు టీం విజయం సాధించింది. ఈ టోర్నమెంట్ పోటీల్లో నిర్వాహక కన్వీనర్ రేసు ఆదినారాయణమూర్తి, సర్పంచ్ గుండు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ కొర్సా రామచంద్రయ్య, గ్రామపెద్దలు ముర్రం వీరభద్రం, కొర్సా రమణబాబు, పలువురు క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కే.రేగుబల్లి పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న కే.రేగుబల్లి 1 ఆశ్రమ బాలికల పాఠశాలలో 2002 -2003 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ కలుసుకుని తమ ఆనందాన్ని పంచుకుంటూ ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న రోజుల గురించి జ్ఞప్తికి తెచ్చుకుని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ గడిపారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు అయిన ఆనాటి ప్రధానోపాధ్యాయుడు జీ.గోవిందరెడ్డి, ఉపాధ్యాయులు పీ.రవికుమారి, డీ.నాగేశ్వరరావు, నిర్మల రజిని, సీ.హెచ్.సుందర నవమణి, నాగలక్ష్మీ, పీ.వెంకటరమణారెడ్డి, తదితరులను శాలువాలతో సన్మానించి ప్రేమతో బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బీ.వెంకటలక్ష్మీ, ఎన్.శాంతిచందన, బీ.గీత, సీహెచ్ వాణి, కే.శ్రీదేవీ, ఏ.లక్ష్మి, పీ.మహాలక్ష్మి, ఎస్.నాగమణి, కే.లింగమ్మ, కే.సుజాత, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాస కళ్యాణం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గొమ్మూరు కాలనీ శివారు పవిత్రమైన గోదావరి నది తీరమున డాక్టర్ వివి మల్లేవ్వరరావు వ్యవసాయ క్షేత్రంలో అంగరంగ వైభవంగా గురువారం సాయంత్రం శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం తిరుమల తిరుపతి దేవస్థానం 20 మంది వేద పండితులు(అర్చకులు) మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా కన్నులు పండుగగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం జరిపించారు. ఉదయం నుండి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నప్రసాదాలు అందజేశారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా టిటిడి రిత్వికుల ఆధ్వర్యంలో సాయంత్రం స్వామివారి కళ్యాణ వేడుక అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. టీటీడీ నుంచి స్వామి వారి ఉత్సవ విగ్రహాలను మూడవ తేదీ సాయంత్రం ఘన స్వాగతం పలికారు. అక్కడ నుండి నాగినేని ప్రోలు, రెడ్డిపాలెం కళ్యాణవేదిక వరకు కోలాట నృత్యాలతో కళ్యాణ వేదిక వద్దకు చేరుకున్నారు. కళ్యాణ వేడుక అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి, అనంతరం పదివేల మంది భక్తులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, నిర్వాహకులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# పలు విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎడవల్లి





కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 4 – ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం సీతారాంపురం గ్రామ పంచాయతీ రాజుతండాలో నాభిశిల, బొడ్రాయి, ఆంజనేయ స్వామి సహిత ముత్యాలమ్మ తల్లి, పోతురాజుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా మధురబస్తీలోని శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ తల్లి, పోతురాజు బలిపీఠం విగ్రహ యంత్ర ప్రతిష్ట మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య, శ్రీనులు ఎడవల్లికి ఘన స్వాగతం పలికారు. శాలువ కప్పి సత్కరించారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సకినాల వెంకటేశ్వర్‌రావు, గుగులోత్ భద్రు, బానోత్ శివ, గుగులోత్ వెంకన్న, గుగులోత్ రమేష్, రాములు, శంకర్, హరి, కిషన్, బట్టు గణేష్, భూక్యా శ్రీనివాస్, శనగ లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

# టీడీపీ మినీ మహానాడును జయప్రదం చేయండి



కొత్తగూడెం టౌన్, మే 4 – ప్రభాతవార్త: తెలుగుజాతి ఆశాజ్యోతి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కొత్తగూడెంలో మినీ మహానాడు నిర్వహించడం కోసం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సూచన మేరకు ఖమ్మం పార్లమెంట్ అబ్జర్వర్ కూరపాటి వెంకటేశ్వర్లు నాయకత్వంలో సత్తుపల్లి పట్టణంలో ఈ నెల 7వ తేదీ ఆదివారం నిర్వహించడం జరుగుతుందని కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కనుకుంట్ల కుమార్, రైతుసంఘం అధ్యక్షుడు కాపా కృష్ణమోహన్‌లు తెలిపారు. ఈ మినీ మహానాడులో రాష్ట్ర అధ్యక్షుడితో పాటు రాష్ట్ర నాయకులు, జాతీయ నాయకులు అతిథులుగా పాల్గొంటారు. ఈ మినీ మహానాడులో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాటుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తీర్మానాలు ప్రవేశ పెట్టడంతో పాటుగా వాటిపై చర్చించి బలపరచడం జరుగుతుంది. కావున ఈ మినీ మహానాడు కార్యక్రమానికి 34 మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పట్టణ పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, భిమానరులు, యువత, విద్యార్థి నేతలు, మహిళా నాయకులు, టీడీపీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అమ్మదీవెనలతో అందరూ చల్లగా ఉండాలి



కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 4 – ప్రభాతవార్త: అమ్మ దీవెనలతో అందరు చల్లగా ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ 30వ వార్డులో బంగారు పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై అమ్మవారికి పూజలు చేసి అమ్మవారి దీవెనలు తీసుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, స్థానిక కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య, కో ఆప్షన్ మెంబర్ దుంపల అనురాధ, బీఆర్ఎస్ నాయకులు ఎంఏ రజాక్, బూసి, పూర్ణ, మెరుగు అనసూయ, పిడుగు శ్రీను, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వీవోఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి



కొత్తగూడెం టౌన్, మే 4 – ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో గత 18 రోజులుగా సమ్మె చేస్తున్న వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. గురువారం మధ్యాహ్నం దీక్ష శిబిరానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. దీక్షను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... ప్రభుత్వం పేద ప్రజల పట్ల కక్షపూరిత చర్యలు చేపడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు ప్రజానీకం కోసం కాకుండా బీఆర్ఎస్ నాయకులకు చేరపిస్తే బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, పందాల సరిత, నాగోల్ శ్రీలక్ష్మీ, రాజేశ్వరి, గౌరి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఎంపీటీసీ



ఇల్లెందు రూరల్, మే 4 – ప్రభాతవార్త: ఇల్లెందు మండలంలోని ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చెన్నలగడ్డ బొమ్మల సీతమ్మ దశదిన కర్మలకు గాను ఎంపీటీసీ పూనెం లింగమ్మ 50 కేజీల బియ్యం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సారయ్య, ప్రదీప్‌లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన 15వ బెటాలియన్ కమాండెంట్



ఖమ్మం, మే 04, ప్రభాతవార్త: ఐడిఓసీలో కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ వీపీ. గౌతమ్‌ను సత్తుపల్లి 15వ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్‌పాషా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు విపి. గౌతమ్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టను అడ్డుకుంటాం

**శ్రీ కృష్ణుని రూపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నెలకొల్పడం సరైందికాదు**

**రెండు తెలుగు రాష్ట్రాలలో ఆందోళనలు నిర్వహిస్తాం**

**యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు రాములు యాదవ్**




ఖమ్మం, మే 04, ప్రభాతవార్త: ఖమ్మం జిల్లాలో ఒక సామాజిక వర్గం శ్రీ కృష్ణుని రూపంలో ఉన్న విగ్రహాన్ని 15 రోజులలో ఖమ్మం నగర పరిధిలోని లకారం ట్యాంక్ బండపై నెలకొల్పాలని చూడటం సరైంది కాదని, శ్రీ కృష్ణుని రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని నెలకొల్పితే అడ్డుకుంటామని యాదవ హక్కుల సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ హెచ్చరించారు. గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాదవ సామాజిక వర్గం కృష్ణుని ఆరాధ దైవంగా భావిస్తారని, అటువంటి దైవాన్ని కించపరిచే విధంగా ఒక సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని విగ్రహం రూపంలో ప్రతిష్టించడం కృష్ణుణి కొలిచే భక్తులను అవమాన పరిచినట్లేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ అంటే యాదవులకు అభిమానం ఉందని, కానీ శ్రీ కృష్ణుడి రూపంలో ఉన్నదాన్ని పెట్టడం సరైంది కాదన్నారు. ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్ట చేసినట్లయితే రెండు తెలుగు రాష్ట్రాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్‌రావు యాదవ్, జాతీయ అధికార ప్రతినిధి కె. దేవేందర్ యాదవ్, జిల్లా అధ్యక్షులు పి. కోటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభకు వేలాదిగా తరలిరండి

**– బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం, మే 4 – ప్రభాతవార్త: తెలంగాణ భరోసా సభకు జిల్లా నుంచి వేలాదిగా తరలి రావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభ గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి 36 మంది బీఎస్పీ ఎంపీలతో లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్దతు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, శనిగరపు నిరంజన్‌కుమార్, వంగా రవిశంకర్, సందేల సందీప్, తాటిపాముల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యువ గులాబీ సైనికుల్లారా...-పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - పనిచేస్తేనే పదవులు -పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యూత్ సమావేశంలో ప్రభుత్వ విప్‌రేగా





మణుగూరు, ప్రభాతవార్త, మే4:
యువ గులాబీ సైనికులు పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, కష్టపడి పనిచేసే వాళ్లకే పార్టీ పదవులు అని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలి భవనం నందు నిర్వహించిన పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యూత్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల సమయం వచ్చిందని, యువత ప్రజలలో మమేకం కావాలని, ప్రతి ఒక్కరూ పార్టీ విజయం కోసం శ్రమించాలన్నారు. ప్రతి గ్రామంలో స్కానింగ్ నిర్వహించాలని, ప్రతి అంశాన్ని స్క్రీనింగ్ చేయాలన్నారు. ప్రజల పట్ల యువ కార్యకర్తలు మర్యాదగా ఉండాలని, గౌరవంగా ఉంగాలన్నారు. మీపని మీరు చేయాండి అన్ని రకాలుగా పార్టీ అండగా ఉంటుందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబంధు పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే సహించనని అన్నారు. ఇక పైరవులు చెల్లవ్ అని, దళిత బంధు పథకం, గృహలక్ష్మి రూ.3లక్షలచే నిర్మించే ఇండ్లను అర్హులకు అందుతాయని, తనే స్వయంగా దళితబంధు,గృహలక్ష్మి పథకాలను నిరుపేద ప్రజలకు చేరేలా చర్యలు తీసుకుంటానని, రేపు, ఎల్లుండి దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నమూదు మొదలవుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలోఎన్ఎన్ రాజు, మిట్టపల్లి సాగర్ యాదవ్,రాహుల్ గౌడ్, పవన్‌నాయక్, బొశెట్టి రవిప్రసాద్, జి. రంజిత్, రుద్ర వెంకట్ ఆయా మండలాల యూత్ అధ్యక్షలు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా హ్యాట్రిక్ విజయం కోసం పని చేయాలి

## -సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి- మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా



మణుగూరు, ప్రభాతవార్త, మే4:
అందరూ రానున్న ఎన్నికల్లో మూడవసారి బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయానికి సమిష్టిగా పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా ఇల్లందు గెస్ట్‌హౌజ్ నందు నిర్వహించిన మణుగూరు మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు, బూత్ సమన్వయ కర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన సంక్షమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయం వచ్చిందని, ప్రతి ఒక్కరూ బాత్ కమిటీలను సమన్వయం చేస్తూ పార్టీ బలోపేతంకు పనిచేయాలన్నారు. అన్ని గ్రామాల్లో సమన్వయ కర్తలు పర్యటిస్తూ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. అందరూ వ్యూహాత్మంగా వ్యవహారిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం ర్సింహారావు, ముత్యంబాబు, అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, రామిరెడ్డి, బొలిశెట్టి నవీన్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, కత్తి రాము, వట్టం రాంబాబు, కీసర శ్రీనివాసరెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, నూకారపు రమేష్, యూసఫ్ షరీఫ్, ఎడ్ల శ్రీను, అక్కిరెడ్డి సంజీవరెడ్డి, కుంటా లక్ష్మణ్, ఈరెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్



మణుగూరు, ప్రభాతవార్త, మే4:
సింగరేణి ఉద్యోగుల పిల్లలు వేసవి క్రీడా శిక్షణా శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం నందు పిల్లల వేసవి శిక్షనా శిభిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.ఈ నెల 27 వరకు పుట్‌బాల్, బాస్కెట్ బాల్, వాలిబాల్, ఆథ్లేటిక్స్‌లోని ఆయా విభాగాల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.18 ఏండ్లలోపు పిల్లలుఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, రామేశ్వరరావు, అబ్దుల్‌రవూఫ్, జాన్‌వెస్లీ, నాగరాజు, బన్ను, మురగన్, ప్రేమ్‌కుమార్, రామ్‌లాల్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ రేగాను కలిసిన కార్యదర్శులు



మణుగూరు, ప్రభాతవార్త, మే4:
ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును గురువారం మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ నందు గ్రామ పంచాయతీ కార్యదర్శులు కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. జూనియర్‌పరచాయతీ కార్యదర్శులను, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంటు చేసి వారికి పే స్కేల్సు అందించాలని కోరారు. మృతి చెందిన 42 మంది పంచాయతీ కార ్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలతో పాటు వారికి నా ్యయం చేయాలని కోరారు.




# 8న మంత్రి పువ్వాడ పర్యటన

మణుగూరు, ప్రభాతవార్త, మే4:
ఈనెల 8న పినపాక నియోజకవర్గంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ నందు విలేకర్లతో మాట్లాడారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మణుగూరు, పినపాక, కరకగూడెం, అశ్వాపురం మండలాల్లో వంతెనలు, రోడ్లు, ఆర్టీవో కార్యాలయంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనులు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# జనచైతన్యయాత్ర

## తూతిక ప్రకాశ్ సేవలు అభినందనీయం



మణుగూరు, ప్రభాతవార్త, మే4:
జన చైతన్య బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకున్న తూతిక ప్రకాశ్ సేవలు అభినందనీయమని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ నందు జనచైతన్య బైక్ యాత్ర ముగింపు సందర్భంగా అలుపెరగని ఉద్యమకారులు తూతిక ప్రకాశ్‌ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ జనచైతన్య బైక్ యాత్ర పేరుతో 55రోజుల్లో 4350 కిలో మీటర్లు 15 జిల్లాలో పర్యటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యుజన నాయకులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌ను కలిసిన మందడి సంజీవరావు



మణుగూరు, ప్రభాతవార్త, మే4:
జాతీయ వినియోగదారుల అండ్ మానవహక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు గురువారం మణుగూరు పట్టణంలోఅసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రాజును కలిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థనకు తరలిన పాస్టర్లు

కామేపల్లి, మే 4 ప్రభాతవార్త:
నేషనల్ ప్రైయర్ డే సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో



గురువారం సాయంత్రం బీఆర్ఎస్ ఎంఎల్సీ రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రార్ధన కార్యక్ర ్మంకు మండలానికి చెందిన ఫాస్టర్లు ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో తరలివెళ్ళారు. ఖమ్మంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.తొలుత పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు.నేషనల్ ప్రైయర్ డే ప్రాధాన్యతను వివరించారు.

## న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి



<u>*మరిపెడ, మే4, ప్రభాతవార్త*</u>

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను తక్షణమే పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ సెక్రటరీల జిల్లా అధ్యక్షుడు జక్కుల నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ కార్యాలయ ఆవరణలో జెపిఎస్ మండల అధ్యక్షుడు దొంతు లెనిన్ ఆధ్వర్యంలో ఏడవ రోజు నిరవదిక సమ్మెలో భాగంగా వినూత్నంగా జెపిఎస్ ఆకారంలో కూర్చొని రంగవల్లుల రూపంలో నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ నోటిఫికెషన్‌లో పెర్కొన్న ప్రకారం జెపిఎస్‌లను మూడుసంవత్సరాలు ప్రొబిషనరీ పిరియడ్ అయిపోయిన వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. జివో నెంబర్ 26ని తీసుకొచ్చి ఒక సంవత్సరం గడువు పొడగించినప్పటికీ ఉద్యోగభద్రత కల్పించకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి జెపిఎస్‌లను రెగ్యులర్ చేయాలని కోరారు. లేనిపక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జెపిఎస్‌లు రామోజి, సుమలత, దశరథ్, అశోక్, సోమేశ్వరి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## జెపిఎస్‌లను రెగ్యులర్ చేయాలి



<u>*కురవి, మే4, ప్రభాతవార్త*</u>

గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోసించే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేసి వారికి ఉద్యోగభద్రత కల్పించాలని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఏడురోజులుగా సమ్మె నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు గురువారం సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను, అవుట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను ఒకేసారి రెగ్యులర్ చేయాలని, నాలుగు సంవత్సరాల ప్రొబిషన్ పిరియడ్‌ను సర్వీసులో కలుపాలని, వారి న్యాయమైన డిమాండ్‌ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు పొగుల శ్రీనివాస్‌గౌడ్, మండల కార్యదర్శి కరణం రాజన్న, కన్నె వెంకన్నలు సంఘీబావం తెలుపగా కార్యదర్శులు రాము, రంజిత్, రాజు, యుగందర్, మౌనిక, రమ, కరిష్మా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సదస్సును విజయవంతం చేయాలి

<u>*మరిపెడ, మే4, ప్రభాతవార్త*</u>

మున్సిపాలిటీ కేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్‌హాలులో నేడు నిర్వహించే విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును విజయవంతం చేయాలని మరిపెడ ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా వినియోగదారులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

<u>*కురవి, మే4, ప్రభాతవార్త*</u>

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం అని డోర్నకల్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం మండలపరిషత్ కార్యాలయంలో మండలపరిషత్ అధ్యక్షురాలు గుగులోతు పద్మావతిరవినాయక్ అధ్యక్షతన జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు చెకులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బంగారు తెలంగాణను నిజం చేసి చూపించిన మహనీయుడు సిఎం కేసీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలన కొనసాగుతుందని ప్రతి ఒక్కరు అభివృద్ధి పథంలో పయనిస్తున్నారన్నారు. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలుస్తున్నారన్నారు. అనంతరం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావం తెలిపి వారి సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు తన్నుకుండ్రు

### పోలీస్ స్టేషన్‌లో ఒకరిపై ఒకరు ఫిర్యాదు

<u>*బయ్యారం మే 3 ప్రభాతవార్త:*</u>

మండలంలోని బిఆర్ఎస్‌లో మూడు వర్గాలుగా విడిపోయి ఉన్నారు. ఎమ్మెల్యే హరిప్రియ వర్గంగా, మంత్రి వర్గంగా ,యంపి వర్గంగా ఉండి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు.అయితే మండలంలో మంత్రి యంపి మద్దతు దారులు ఒకవర్గంగా ఎమ్మెల్యేమద్దతుదారలు మరోవర్గంగా విడిపోయి ఉండటమేగాక మంత్రి యంపిలు వచ్చిన సందర్బంలో ఎమ్మెల్యేఅనుచరులు దూరంగా ఉంటారు.అట్లనే ఎమ్మెల్యేవచ్చిన సమయంలో మంత్రి యంపి మద్దతుదారులు కన్పించరు .అందరు బిఅర్ఎస్‌లోనే ఉన్నా, అదిపత్యపోరు స్పష్టంగానే గీతగీసినట్లుగా ఉంది.అనేక కార్యక్రమాలు కూడా విడివిడిగానే చేపట్టిన సంఘటనలు అనేకం.విబేదాలుతీవ్రస్థాయిలో ఉన్నప్పటికి అవ్వి తన్నుకునే దాకపోలేదు. కాని గురువారం ఎమ్మెల్యే అనుచరుడు దాసరి రాముకు, యంపి మంత్రి అనుచరుడు భూక్యప్రవీన్‌మద్య ఘర్షణ జరిగింది.ఒకరిపై ఒకరు దాడి చేసుకుని తన్నుకున్నారు.ఇద్దరు ෆ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసుకున్నారు.తనను కులంతో దూషించాడని భూక్యప్రవీన్ పిర్యాదు చెయ్యగా తనపైదాడిచేసి కొట్టాడని రాము పిర్యాదు చేశాడు .ఇద్దరు పిర్యాదు చేశారని కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని ఎస్ఐ రమాదేవి తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకుంటే విదుల్లో చేరుతాం



<u>*మహబూబాబాద్ రూరల్, మే4, ప్రభాతవార్త*</u>

రాష్ట్రప్రభుత్వం 2019లో గ్రామపంచాయతీ కార్యదర్శులుగా నియమకం చేపట్టిన సమయంలో ఇచ్చిన మాటను నిలుపుకుంటే తాము వెంటనే విదుల్లో చేరి పనిచేస్తామని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పెర్కొన్నారు. గురువారం మండలప్రజాపరిషత్ కార్యాలయ సమీపంలో చేపట్టిన సమ్మె 7వ రోజుకు చేరుకున్న సందర్భంగా దీక్షచేపట్టిన ప్రాంతంలో కార్యదర్శులు చేపట్టే వివిధ రకాల పనులకు సంబందించిన పేర్లతో కూడిన ముగ్గును వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు మూడు సంవత్సరాల కాలపరిమితి పూర్తి అయిన తర్వాత పూర్తిస్థాయి ఉద్యోగులుగా చేస్తామని ఇచ్చిన హామిని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుందర్‌నాయక్, శ్రీనివాస్, కృష్ణవేణి, రజిత, స్పందన, మహేశ్వరి, పార్వతి, నిరోష, ఉమారాణి, జగన్, హరిష్, సురేష్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, నరేష్, కుమార్ ఉన్నారు.

## పోలీస్ డ్రైవర్‌కు కంటివెలుగు పరీక్షలు



<u>*మహబూబాబాద్, మే4, ప్రభాతవార్త*</u>

జిల్లా పోలీస్ కార్యాలయంలో, పోలీస్‌స్టేషన్‌లో డ్రైవర్‌లుగా విదులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్‌గా విదులు నిర్వహించే క్రమంలో కంటిచూపు స్పష్టంగా కనబడడం ఎంతో అవసరం అన్నారు. వాహనాలు నడిపే సమయంలో డ్రైవర్‌తోపాటు వాహనంలో ఉన్న సిబ్బంది, అధికారుల ప్రాణాలు డ్రైవర్‌ల చేతిలో ఉంటాయని అంతేగాకుండా వాహనాలు రాష్ డ్రైవింగ్ చేయకూడదని, అవసరానికి మించి పోలీస్ సైరన్ వాడకూడదన్నారు. విదులతోపాటు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. కంటిచూపు సమస్య ఉన్న వారు కళ్లద్దాలు తప్పనిసరిగా వాడాలన్నారు. ఏమైనా సమస్యలుంటే వెంటనే అధికారులకు తెలుపాలన్నారు. మొత్తం 65మంది డ్రైవర్‌లకు కంటిపరీక్షలు నిర్వహించినట్లు పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ పూర్ణచందర్, సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## వీవోఏల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి సరికాదు



<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే వీవోఏల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి సరికాదని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. ఇల్లెందులో గత 18 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న వీవోఏల శిబిరాన్ని సందర్శించి సమ్మె చేస్తున్న వారందరికీ సీఐటీయూ రాష్ట్ర కమిటీ తరుపున అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని, లేని పక్షంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని రంగాల కార్మికులను ఉద్యమంలో దింపుటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నబి, తాళ్లూరి కృష్ణ, కూకట్ల శంకర్, సుల్తానా, నవ్య, ప్రమీల, పాపారావు, మోతీలాల్, వసంతరావు, లత, రజిత, వసంత, సునీత, సురేష్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో ఉచిత వేసవి క్రీడా శిక్షణా శిబిరం ప్రారంభం


<u>*ఇల్లెందు, ప్రభాతవార్త :*</u>




సింగరేణి ఇల్లెందు ఏరియా ఉద్యోగులకు ఇల్లెందు ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి గాను బాస్కెట్ బాల్, ఫుట్‌బాల్ క్రీడలకు సంబంధించి 18 సంవత్సరాల లోపు సింగరేణి ఉద్యోగుల పిల్లల కోసం వేసవికాల క్రీడా శిక్షణా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. ఈనెల 7 నుంచి 25 రోజుల పాటు ఉదయం ఆరు గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం ఐదున్నర గంటల నుంచి 7 గంటల వరకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆసక్తి గల 18 సంవత్సరాల లోపు గల ఉద్యోగుల పిల్లలు ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలోని కమ్యూనికేషన్ సెల్‌లో సంప్రదించాలని జీఎం తెలిపారు. సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

## టేకులపల్లిలో సబ్ పోస్టాఫీస్ ప్రారంభం

<u>*టేకులపల్లి, ప్రభాతవార్త :*</u>



టేకులపల్లి మండల కేంద్రంలో సబ్ పోస్టాఫీస్‌ను ఉమ్మడి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ బి.రవికుమార్ గురువారం ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకులపల్లి సబ్ పోస్టాఫీస్‌కు గురువారం నుంచి పిన్‌కోడ్ మారిందని కొత్త పిన్‌కోడ్ అమలులోకి వస్తుందన్నారు.



ఇప్పటి వరకు ఉన్న 507123 స్థానంలో 507127 కేటాయించామని, దానిని ఉపయోగిస్తే సులభంగా ఉత్తర ప్రత్యుత్తరాలు వస్తాయని వివరించారు. ఇతర సబ్ పోస్టాఫీస్‌లలో ఉండే అన్ని సదుపాయాలు ఉంటాయని వివరించారు. ఈ సదవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టేకులపల్లి సర్పంచి బోడ సరిత, పోస్టల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పలు శాఖల అధికారులతో మంత్రి ఎర్రబెల్లి సమీక్ష



కేటీఆర్ పర్యటను విజయవంతం చేయాలి

కేటీఆర్ షెడ్యూల్‌పై మంత్రి ప్రత్యేక దృష్టి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

నేడు వరంగల్‌కు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, చేనేత, పురపాలక పట్టణాభివృద్ధి శాఖల మంత్రి కేటీఆర్ పర్యటనకు రానున్న సందర్భంగా నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి కేటీఆర్ పర్యటన సందర్భంగా చేపట్టనున్న ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ హనుమకొండ కలెక్టర్లు సీపీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులతో హనుమకొండలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్షించారు. అనంతరం రేపు కేటీఆర్ చేతుల మీదుగా జరగనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రదేశాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్, కలెక్టర్లు, సీపీ ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా హనుమకొండ బిఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయం, వైకుంఠదామం, కాజీపేటలో నిర్వహించనున్న బహిరంగ సభ స్థలం భూమి పూజ జరిగే వరంగల్ నాయకుడు పెట్రోల్ బంకు ప్రాంతాన్ని సందర్శించారు. ఆయా చోట్ల ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ గతంలో కనివినీ ఎరుగని రీతిలో వరంగల్ మహానగర అభివృద్ధికి రూ.2500 కోట్లకు పూగా నిధులు తెచ్చామని, సీఎం కేసీఆర్ ఆశీస్సులు, మంత్రి కేటీఆర్ హరీష్‌రావుల సహకారంతో రెండు వేలకు పైగా కోట్ల రూపాయలను ఖర్చు చేశామని వెల్లడించారు. కేటీఆర్ ఈ ఒక్క రోజే వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 181 కోట్ల 45లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారన్నారు.

# ఈవీఎం గోడౌన్ తనిఖీచేసిన జిల్లా కలెక్టర్




ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

సాధారణ తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎన్నికల యంత్రాల (ఈవీఎం) ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్‌ను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పరిసరాలను పరిశీలించి అన్ని ప్రభుత్వ సూచనల మేరకు ఉన్నాయా లేవా చూశారు. ఏమైనా అవసరాలు ఉంటే సంబంధిత సిబ్బందికి తెలియపరిచాలని, పోలీస్, ఎన్నికల విభాగం వారికి ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈఆర్వో ఇన్‌చార్జి మన్సూర్ ఆలీ, జనగామ తహసీల్దార్ రవీందర్, ఎన్నికల విభాగం తహసీల్దార్ గంగాభవాని, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

భూపాలపల్లి, మే04, ప్రభాతవార్త

జిల్లాలో రెండవ విడతగా జరుగుతున్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. గురువారం పట్టణంలోని భాస్కర్‌గడ్డలో నిర్మిస్తున్న 416 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను, జంగేడు రోడ్డు విస్తరణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భాస్కర్‌గడ్డ వద్ద రూ. 22.48 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 416 డబుల్ బెడ్ రూం నిర్మాణ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వేశాలపల్లిలో నిర్మించి లబ్ధిదారులకు అందజేసిన 544 డబుల్ బెడ్ రూం ఇండ్ల వద్ద కనీస మౌలిక వసతులు సంప్ నిర్మాణం, విద్యుత్ వైరింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారుల సమన్వయంతో మున్సిపల్ శాఖ అధికారులు త్రాగునీటి పైప్ లైన్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పనులు నాణ్యతగా చేపట్టాలని ఆదేశించారు. రూ. 4 కోట్లతో జంగేడు రోడ్డు విస్తరణ పనులకు నిధులు మంజూరు చేయటం జరిగిందని, రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో అవసరమైన భూమి సేకరణకు సామరస్యంగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు, ఆక్రమణలు తొలగించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ అనిల్‌కుమార్, డీఈ పిఆర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# రామప్పను సందర్శించిన డిటిసిపి అధికారులు



వెంకటాపూర్, మే 4, ప్రభాతవార్త :

ప్రపంచ ప్రఖ్యాతి పొంది, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని డిస్ట్రిక్ట్ టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారులు గురువారం సందర్శించారు. డైరెక్టర్ ఆఫ్ టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ హైదరాబాద్ కె. విద్యాధర్, జాయింట్ డైరెక్టర్ డి. రమేష్ బాబులు దేవాలయానికి రాగా వారికి సాదరని స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలోని మూల విరాట్ శ్రీ రామలింగేశ్వరుని సన్నిధిలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గైడ్ గోరంట్ల విజయ్ రామప్ప దేవాలయం శిల్పకళా సంపదతో పాటు ఆలయ ప్రాశస్త్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిస్ట్రిక్ట్ టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆఫీసర్ కె. రాజు, ఎల్.టి.పి జి. శ్రీనివాస్‌లు మరియు సర్వేయర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించిన పార్టీ అధినేత సీఎం కేసీఆర్

## పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

దేశ రాజధాని ఢిల్లీ వసంత విహార్‌లో అధునాతనంగా నిర్మించిన బిఆర్ఎస్ కేంద్ర కార్యాలయానికి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు గురువారం మధ్యాహ్నం ప్రారంభించారు. కేసీఆర్ మొదట యాగశాలను సందర్శించి పూలు జల్లి నమస్కారం చేశారు మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య రిబ్బన్ కత్తిరించి నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఉన్న సీఎం కేసీఆర్ ఛాంబర్‌లో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపిన రాజ్య సభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర. ఈ కార్యక్రమంలో పార్టీ సెక్రటరీ జనరల్ కే.కేశవరావు, మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, లోక్‌సభలో బిఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, ఎంపిలు, బోగినపల్లి సంతోష్‌కుమార్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, బోర్లకుంట వెంకట్, నేతకాని, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు హృదయపూర్వ శుభాకాంక్షలు తెలిపారు.

# నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



మహబూబాబాద్, మే4, ప్రభాతవార్త

విజయాలు అంత సులభంగా రావని నిరంతర సాధనతోనే అవి సాధ్యమవు తాయని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశమందిరంలో ఆయన మాట్లాడుతూ.. ఉత్తమ గ్రామపంచాయతీలుగా గెలుపొందాలను కుంటే సరిపోదని దానికి సరైన ప్రణాళికలు ఉండాలన్నారు. ప్రజల్లో అవగాహన అత్యంత ప్రధానమని, ప్రజల చైతన్యంతోనే సాధ్యమవుతుందన్నారు. ఇల్లాస్థాయి అధ్యయన బృందం ఏర్పాటు చేయాలని, అంశాలవారిగా గ్రామాలలో అభివృద్ధి పురోగతిని లెక్కించాలన్నారు. రోజువారి పారిశుధ్యం మెరుగుపై ప్రధాన దృష్టిపెట్టాలన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సలహాలు, సూచనలు ఇస్తూ మార్గనిర్దేశం చేయాలన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. 4,5 పంచాయతీలను క్లస్టర్‌గా ఏర్పాటు చేసి పర్యవేక్షణ బాధ్యతలు మండలస్థాయి అధికారులకు కేటాయించాలన్నారు. అభివృద్ధిపై ప్రచారం చేపడుతూ ఫొటోస్, వీడియోలు తీయించాలన్నారు. సమ్మర్‌స్పోర్ట్స్ మొదలుపెట్టాలని, ఉపాధిహామి కూలీల సంఖ్య పెంచాలన్నారు. గ్రామాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ పరిశుభ్రమైన గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్, జెడ్పి సీఈవో రమాదేవి, డిఆర్డిఏ పిడి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి దస్‌సింగ్, ఉపసీఈవో నర్మద, ఎంపిడివోలు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు కార్యకర్తలే నా కుటుంబం

## కడవరకు వారిని కాపాడుకుంటా

### ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌లో చేరికలు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితరాజు యాదవ్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల్తో ముందస్తు ఆత్మీయ సన్నాహక సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఒక్కొక్క కార్యకర్తలను వారి ఆర్థిక పరిస్థితి ఎదుగుదలకు ప్రత్యేక తోప్పాటు కాలనిలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పేదరికం నుండి వచ్చిన తనకు పేదల కష్టాలన్నీ తెలుసుకొని అందుకే వారి కష్టాల నుండి బయటకు తీసుకొచ్చేందుకు తాను అహర్నిషలు కృషి చేస్తామని అలాగే నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన ప్రజలు, ముఖ్యంగా నా వెన్నంటే ఉండి నన్ను ఆదరిస్తున్న కార్యకర్తలను కడవరకు కాపాడుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కావటి కవితరాజుయాదవ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కంకణాల సదానందం, కార్యదర్శి కొశెట్టి వేణు, పొగాకు సదానందం, డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## లక్ష్మీపురంలో కంటి వెలుగు ప్రారంభం



వైరా, మే04,(ప్రభాతవార్త):

వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంపాచయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, ఎంపిడివో శ్రీదేవి, వైద్యులు ఉదయలక్ష్మి, శ్యామ్‌బాబు, సర్పంచ్ రామారావు, ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఆర్.భారతి, సువర్ణలత, సీతారాములు, ధనలక్ష్మి, కవిత, ఆదిలక్ష్మి, కృష్ణవేణి, పంచాయతీ సిబ్బంది, కరీం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సేవలకు సరైన వేదిక లయన్స్‌క్లబ్: డాక్టర్ కాపా మురళీకృష్ణ



వైరా, మే04,(ప్రభాతవార్త):

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న లయన్స్ జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు, లక్ష్మీరాజ్యం 6వ వార్డు కౌన్సిలర్ దంపతులు పెళ్లిరోజు పురస్కరించుకొని కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సత్కరించి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒక పేద మహిళ చారమల్ల లలిత కుట్టుమిషన్ వైరా వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. అనంతరం మురళీకృష్ణ మాట్లాడుతూ జీవనోపాధి కోసం అనేక మందికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందజేశామని తెలిపారు. ధాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలను క్లబ్ ద్వారా అందించాలని ఆయన పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాలు చేయాలంటే సరైన వేదిక లయన్స్‌క్లబ్ అని తెలిపారు. సేవామూర్తులు, సేవాతత్పరులు ముందుకు వచ్చి సేవలందించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, సెక్రటరీ రాయపూడి వెంకటేష్, కౌన్సిలర్ వనమా నాగేశ్వరరావు, కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, ఏపూరి రాజారావు, పులి కృష్ణార్జునరావు, నాళ్ళ నాగేశ్వరరావు, అబ్బూరి రమేష్, చింతలపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

వైరా, మే04,(ప్రభాతవార్త):

వైరాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వైరా టౌన్, రూరల్, ఏన్కూరు మండలాలలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే రాములునాయక్ చేతుల మీదుగా అందజేస్తారని బిఆర్ఎస్ వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి పేర్కొన్నారు. కావున లబ్ధిదారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బొర్రా

వైరా, మే04,(ప్రభాతవార్త):



వైరా మున్సిపాలిటీ పరిధిలో గల 5వ వార్డు నందు నివాసం ఉంటు న్న పడిగల కవింద్ర రావు, సాయి అనూరాధ దంపతుల కుమార్తెలైన భువన కృతి, దీక్షితలను మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్‌లు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి నాగి, జాలాది రామకృష్ణ, రేచర్ల సత్యం, రేమల్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమ్మెతో ప్రజల ఇక్కట్లు





కారేపల్లి, (ప్రభాతవార్త, మే 4

సింగరేణి మండలంలో పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేస్తున్న కారణంగా పంచాయతీలలో వివిధ సర్టిపికెట్ల కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అనేకమంది గ్రామ పంచాయతీల చుట్టూ తిరుగుతూ తమకు సంబందించిన సర్టిపికెట్లను పంచాయతీ కార్యదర్శులు దృవీకరించాల్సి ఉండగా పలువురు సమ్మె సమాచారం తెలియక ఎంపిడివో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. గురువారం పేరుపల్లికి చెందిన సునీత అనే మహిళ వారి బందువులకు సంబందించిన మరణ దృవీకరణ పత్రం కోసం సంబంధిత కార్యదర్శి భూక్యా నిరంజన్ వద్దకు వచ్చారు. తాము నిరవధిక సమ్మెలో ఉన్నామని, విధులు నిర్వహించటం లేదని చెప్పటంతో చేసేది ఏమీ లేక ఆమె వెనుదిరిగి వెళ్లిపోయింది. కార్యదర్శుల సమ్మె విషయంలో ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోకపోతే విద్యార్థులు ఇతరులు తమ సర్టిపికెట్లకు ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది.

## శ్రీభవాని శంకర్ స్వామి శివలింగ వాయు ప్రతిష్ట మహోత్సవం



వైరా, మే04,(ప్రభాతవార్త):

వైరా షిరిడి సాయిబాబా మందిరం నందు నూతనంగా నిర్మించబడిన బ్రహ్మ సూత్రాత్మక శ్రీభవాని శంకర్ స్వామి వారి వాయు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం 4వ తారీఖు నుండి 6వ తారీఖు వరకు ప్రతిష్ట కార్యక్రమం, పంచలోహ శ్రీసీతాసమేత శ్రీ రామచంద్రస్వామి లక్ష్మణ హనుమంతు విగ్రహ సంస్కరణ కార్యక్రమం జరుగుతుందని మందిర కమిటీ చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, సెక్రటరీ రాయల నారాయణరావు, కోశాధికారి లగడపాటి బోస్ తెలిపారు. 6వ తారీఖు శనివారం ఉదయం 8.50 గంటలకు శ్రీభవాని శంకర్ స్వామి వారి వాయు ప్రతిష్ట కార్యక్రమం, శ్రీ సీతారామచంద్రస్వామి వారి శాంతి కళ్యాణోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రతిష్ట కార్యక్రమాలు బ్రహ్మశ్రీ రంగుబట్ల ప్రసాద్ శర్మ, తాటికొండాల ఆదిత్యశర్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని మందిర కమిటీ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, మిద్దె సుబ్బారావు తెలిపారు. విగ్రహాలను శ్రీరామనేని చిన్న ఈశ్వరయ్య జ్ఞాపకార్థం వారి సతీమణి శ్రీరామనేని పరాలమ్మ కుమారుడు శ్రీరామనేని నాగేశ్వరరావు, నర్మదా దంపతులు అందిస్తున్నారని వారు తెలిపారు. కావున భక్తులు ప్రతిష్ట కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. మందిర కమిటీ సభ్యులు తల్లపురెడ్డి గోపాలకృష్ణరెడ్డి, చిట్యాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ.శ్రీ.శ్రీ ఉడుముల బాల డిడికి స్వాగతం

వైరా, మే04,(ప్రభాతవార్త):



పునీత కార్మిక జూబ్లీ వార్షికోత్సవం సందర్భంగా (ఆర్‌సిఎం) చర్చ్ వైరా పట్టణానికి మొట్టమొదటి సారిగా విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ ఉడుముల బాల డిడిని వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి సైదులు, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, చింతపల్లి బుజ్జి, నాగబత్తిన రమేష్, దుగ్గిరాల జాకోబు, దాసరి కృష్ణ, దుగ్గిరాల సామేల్, కోపిలా పాపారావు, యానా, ఆర్‌సిఎం చర్చి ఫాదర్ అరుణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





## కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



కారేపల్లి, (ప్రభాతవార్త, మే 4

గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు ఎంపిడివో కార్యాలయం ముందు కార్యదర్శులు చేపట్టిన నిరవదిక సమ్మె గురువారం 7వ రోజుకు చేరుకుంది. సమ్మెకు సిపిఐ పార్టీ నాయకులు సంఘీబావం తెలిపారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి సిపిఐ పార్టీలు కార్యదర్శుల నిరవదిక సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. నాలుగు సంవత్సరాలుగా ప్రభుత్వ పనులు నిర్వహించిన కార్యదర్శులకు రెగ్యులైజేషన్ చేయాల్సి ఉండగా ప్రభుత్వం మాట్లాడకపోవడం విచిత్రమన్నారు. 7రోజులుగా కొనసాగుతున్న సమ్మెను పరిష్కరించే దిశగా ప్రభుత్వం పనిచేయకపోవడం విచారకరమన్నారు జూనియర్‌పంచాయతీ కార్యదర్శులను, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను పర్మినెంటు చేసి వారికి పే స్కేల్సు అందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కారణాలతో మృతి చెందిన 42 మంది పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు కారుణ్య నియామకాలతో పాటు వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోళ్ల రామస్వామి, సహాయ కార్యదర్శి ఉంగరాల సుధాకర్, చెరుకూరి నర్సయ్య, ఇస్లావత్ బావ్‌సింగ్, తురక మల్లేష్,గుగులోతు మాంగు, వాంకుడోతు హరిసింగ్, బాగం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## వినూత్న రీతిలో పంచాయతీ కార్యదర్శుల నిరసన

కారేపల్లి, (ప్రభాతవార్త, మే 4

తమ డిమాండ్ల సాదనకోసం ఎంపిడివో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు వినూత్నరీతిలో ముగ్గులు వేసి వారి డిమాండ్లను పరిష్కరించాలని నిరసన తెలిపారు. తమకు వివిద డిపార్టమెంట్లలో ఉన్న పనులను ముగ్గుల రూపంలో తెలియజేస్తూ నృత్యరూపంలో నిరసన తెలిపారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శులు లోకేశ్వరీ, అనురాధ, రోజా, సీమశ్రీ,కిష్టవేణి, గౌతమి, నాగలక్ష్మీతోపాటు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కారేపల్లి, (ప్రభాతవార్త, మే 4

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు కారేపల్లిలో గురువారం కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపిడివో పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు కంటి పరీక్షలు చేయించుకుని ఉచితంగా కంటి అద్దాలు పొందవచ్చున్నారు. అదేవిధంగా శస్త్ర చికిత్స అవసరమైన వారికి జిల్లా కేంద్రంలో చికిత్స చేస్తారని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి తేళ్ళ శ్రేష్ఠ, సిహెచ్ఓ భద్రయ్య, ఎఎన్ఎంలు శ్యామల, జయ, ఆశ కార్యకర్తలు జయ కుమారి,నరస్వతి, కరుణ ,కళ్యాణి, వైద్యులు బాబు , షంషుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని విమర్శించే స్థాయి రాయ్‌కి లేదు

-పండుగలకు, పబ్బాలకు గంగిరెద్దులా వచ్చి మాట్లాడటం సరికాదు -విలేకరులతో బీఆర్ఎస్ నాయకులు



సత్తపల్లి,మే 04,ప్రభాతవార్త:

సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిత్యం ప్రజల వెంటే ఉంటూ ప్రజల క్షేమాలను చూసే సండ్రను విమర్శించే స్థాయి పోటూరి మానవతారాయ్‌కి లేదని బీఆర్ఎస్ నాయకులు ఆయనపై తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ బరోషా ఇస్తూ ప్రజల ఆధరాభిమాణాలను చూరగొన్న ఎమ్మెల్యే సండ్రను పండుగలు, పబ్బాలకు వచ్చే గంగిరెద్దులా వచ్చి నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని మానవతారాయ్‌ని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కనిపించడం లేదని బుధవారం పోలీసులకు పోటూరి మావవతారాయ్ ఫిర్యాదు చేయడం పట్ల బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇన్ని రోజులు నువ్వు ఎక్కడ ఉన్నావని, ఎక్కడ ప్యాకేజీలు తీసుకుంటున్నావని రాయ్‌ని ఈ సందర్భంగా నేతలు ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం పని చేస్తున్న సండ్రని ఇష్టానుసారంగా విమర్శిస్తే ప్రజలు గమనిస్తున్నారని, విమర్శించినంత మాత్రాన నువ్వు పెద్దోడివవుతావని అనుకోవడం సరైందికాదన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఇంటింటికి తిరిగి అందిస్తున్న ఏకైక ఎమ్మెల్యే అని అలాంటి ఎమ్మెల్యేని అనుచిత వ్యాఖ్యలు చేసి మనోభావాన్ని దెబ్బతీసినందుకు గాను సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో టీపిసిసి అధికార ప్రతినిధి పోటూరి మానవతారాయ్ పై సిఐ టి. కరుణాకర్‌కు ఫిర్యాదు చేశారు. అనారోగ్యం కారణంగా విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే విదేశీ యాత్రలు అంటూ ప్రచారం చేసి లేని పోని ఆరోపణలు చేయడం కాకుండా సండ్ర పై పోటీ చేసి ప్రజా క్షేత్రంలో పోటీ చేసి నీ బలం నిరూపించుకోవాలని మానవతారాయ్‌ని బీఆర్ఎస్ నేతలు ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షుడు వల్లభనేని వపణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, నాగులమీరా, రఘు, సూరిబాబు, బీఆర్ఎస్ నాయకులు నరుకుళ్ల శ్రీను, నడ్డి ఆనందరావు, మేకల నర్సింహారావు, వళి, వేణు, రాజ్ కుమార్, గఫార్, సతీష్, కంటెఅప్పారావు హెచ్చరించారు.

## అవినీతి ఎమ్మెల్యేలను బయటపెట్టాలి

సత్తపల్లి, మే 04,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకంలో పలు నియాజకవర్గాల పరిధిలలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేలను వ్యతిరేకిస్తూ ఎంఎస్‌పి, ఎంఆర్‌పీఎస్‌ల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఎంఎస్‌పి, ఎంఆర్‌పీఎస్ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన నిరధిక సమ్మె గురువారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత బంధు పథకంలో అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా తన వద్ద ఉందని చెప్పడం జరిగిందని, అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టాను బహిరంగంగా బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈనెల 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలో కలెక్టరేట్‌లను ముట్టడి చేస్తామని లంచాలకు పాల్పడిన



ఎమ్మెల్యేలను సస్పెండ్ చేసి వారి వద్ద ఉన్న సొమ్మును లబ్దిదారులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, గొల్లమూడి శ్రీనివాసరావు, గొల్లమందల ముత్తారావు, పరిగడుపు లక్ష్మణ్, తాళ్ల అర్జున్, గండం రాఘవ, కోట ప్రమోద్, మారకాల మోషియా, తగరం మరియమ్మ, సుగుణమ్మ, లేయమ్మ, తిరుపతమప్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వెంగళరావు జయంతి వేడుకలు



సత్తపల్లి,మే 04,ప్రభాతవార్త:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత స్వర్గీయ సర్దార్ జలగం వెంగళరావు

101వ జయంతి వేడుకలు బీఆర్ఎస్ గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న సర్దార్ జలగం వెంగళరావు కాంక్ష విగ్రహనికి గురువారం ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, తదితరులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంచలంచెలుగా ఎదిగినటువంటి జలగం వెంగళరావు, నాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా కేంద్ర, పరిశ్రమల శాఖ మంత్రిగా వివిధ పధవులు నిర్వహించి రాష్ట్ర అభివద్ధికి విశేష కృషి చేసి ఆ పధవులకే వన్నె తెచ్చిన మహనీయుడు జలగం వెంగళరావు అని వారు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో విద్యా అభివృద్ధి కోసం సత్తుపల్లిలో డిగ్రీ కళాశాలను, ఆరోగ్యం కోసం పెనుబల్లి, సత్తుపల్లిలలో హాస్పిటల్స్‌ను పలు గ్రామాలకు రావడానికి సౌకార్యలను కల్పించిన ఘనత వెంగళరావుదని వారు కొనియాడారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో జలగం వెంగళరావు జయంతి వేడుకలు

సత్తపల్లి, మే 04,ప్రభాతవార్త:



ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత స్వర్గీయ సర్ధార్ జలగం వెంగళరావు 101వ జయంతి వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న సర్దార్ జలగం వెంగళరావు కాంశ్య విగ్రహానికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాల్మన్ రాజు,కాలం కృష్ణ, ఆలావత్ వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విద్య, ఉద్యోగం, విద్యుత్, పలు అభివృద్ధి కార్యక్రమాలకు బాటలువేశారని, ఆనాడు కట్టిన కోర్టు సముదాయం, తహసీల్దార్ కార్యాలయం, ఎంపిఓ ఆఫీసు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ప్రభుత్వ ఆస్పత్రి, జేవీఆర్ కళాశాలలు ఆయన కట్టించినవే ఇప్పటికీ కొనసాగుతున్నాయని వారు అన్నారు.

## నేడు గౌతమబుద్ధని జయంతి ఉత్సవం

మహబూబాబాద్, నెహ్రూసెంటర్, మే4, ప్రభాతవార్త

నేడు గౌతమబుద్ధుని 2567వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని తెలంగాన రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు, దళితరత్న కామ సంజీవరావు గురువారం ో పెర్కొన్నారు. బుద్దుని జయంతిని ప్రపంచ దేవాలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నాయని అలాగే మన దేశంలో కూడా జరుపుకోవాలని అన్నారు.త




## యజ్ఞనారాయణపురంలో కంటి వెలుగు ప్రారంభం



కల్లూరు, మే 4, ప్రభాతవార్త

మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామ పంచాయితీ నందు సర్పంచ్ రావి సూర్యనారాయణ అధ్యక్షతన గురువారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్, వైద్యులు ఇస్రత్ తబస్సుమ్, శ్రీజన్య, సూపర్‌వైజర్ శ్రీకర్, పంచాయితీ కార్యదర్శి నాగశేషిరెడ్డి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జేపిఎస్, ఓసిఎస్‌లను వెంటనే రెగ్యులర్ చేసి ఆదుకోవాలి



కల్లూరు, మే 4, ప్రభాతవార్త

జేపిఎస్, ఓపిఎస్‌లను వెంటనే రెగ్యులర్ చేసి వారిని ఆదుకోవాలని కల్లూరు మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు అన్నారు. మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కల్లూరు మండలంలో పరిషత్ కార్యాలయ ఆవరణలో శాంతియుతంగా జరుగుతున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ సెక్రటరీల నిరసనకు పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్‌రెడ్డి, కల్లూరు మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేసి, గడిచిన నాలుగేళ్ళ కాలాన్ని ప్రొటేషన్ కాలంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, కొండూరు కిరణ్, కీసర శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, గోపాలస్వామి, గుండ్ల పుల్లారావు, లింగపోగు కృష్ణ, తోట జనార్ధన్, జినుగు భాస్కర్‌రావు, టి. కృష్ణ, బి. కృష్ణ, కల్లేపల్లి రమేష్, పోతురాజు నరేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జలగం జయంతి వేడుకలు



పెనుబల్లి, మే 4, ప్రభాతవార్త

అవిభక్త ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సర్దార్ జలగం వెంగళరావు 101వ జయంతి వేడుకలను గురువారం పెనుబల్లి మండలంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెలికాని రాజబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగళరావు చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి కృష్ణయ్య, కాకా వెంకటేశ్వరరావు, బెల్లంకొండ సీతారాములు, గద్దె శ్రీను, గుగులోత్ రామ్‌సింగ్, తిరుపతమ్మ, జిల్లెళ్ళ నరసింహారావు, బొర్రా బాబు, వేముల నరసింహారావు, బల్లి కాసులు, చిలకబత్తుల చెన్నారావు, గొల్లమందల పేరయ్య, నున్నా సురేష్, కర్రి వెంకటాద్రి, ఫకీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల వినూత్న నిరసన

**నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త):** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు నేలకొండపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలో భాగంగా ఏడవ రోజైన గురువారం నేలకొండపల్లి మండల చిత్రపటంను రంగవల్లికగా తీర్చిదిద్ది వినూత్న రీతిలో నిరసన తెలిపారు. జేపిఎస్‌లను క్రమబద్ధీకరించాలని,



ఓపిఎస్‌లను జేపిఎస్‌లుగా మార్చి క్రమబద్ధీకరణ చేయాలని, గ్రామ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేసారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నిరసన సమ్మె దీక్షలను కొనసాగిస్తామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు భైరం దినేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, రామారావు, ఎస్‌కే.ఇబ్రహీం, వీరబాబు, మహేష్‌రెడ్డి, నాగరాజు, ఏ.ప్రసాద్, కే.నాగేశ్వరరావు, వి.గోపిక, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ నిరవధిక సమ్మె దీక్షకు నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు.

# కార్యదర్శుల నిరవధిక సమ్మె 7వ రోజు

**ముదిగొండ, మే 4, (ప్రభాతవార్త):** జూనియర్ పంచాయితీ కార్యదర్శుల నిరవధిక సమ్మె 7వ రోజు గురువారం కొనసాగుతుంది. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు తమను వెంటనే క్రమబద్దీకరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ముదిగొండ మండలం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె 7వ రోజు కొనసాగుతున్నది. ఈ సమ్మెలో భాగంగా ముదిగొండ మండల మహిళా జూనియర్



పంచాయితీ కార్యదర్శులు తమ విధులు, బాధ్యతలు రంగోలి ముగ్గుల రూపంలో తెలిపి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల జూనియర్ పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సొహెబ్ అలీ, కోశాధికారి ఓ. రాంబాబు, వెంకటేశ్వర్లు, భద్రం, సతీష్, నరేష్, నాగరాజ్, వెంకటేష్, నాగమణి, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయండి



**తిరుమలాయపాలెం, మే 4, (ప్రభాతవార్త):** రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని గత వారం రోజులుగా సమ్మెను నిర్వహిస్తున్న కార్యదర్శుల సమ్మెకు పలు సంఘాలు సంఘీభావం తెలిపారు. గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న ఎంపీవోలు, సీఐటీయు, ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలిపి వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు చింతిరాల నాగభూషణం మాట్లాడుతూ.... కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా పంచాయితీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తానని, ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని కోరారు. సీఐటీయు మండల నాయకులు పాషా మాట్లాడుతూ.... పంచాయితీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, వెంటనే రిప్లై చేయాలని కోరారు. మహిళా కార్యదర్శులు ముగ్గులు వేసి రెగ్యులర్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు యాకయ్య, వినోద్, రఫీ, రంలాల్, అనిత, పావని, పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల అవగాహన



**ముదిగొండ, మే 4, (ప్రభాతవార్త):** విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా గురువారం సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు, సిబ్బందికి ముదిగొండ రైతు వేదికలో అవగాహన నిర్వహించారు. జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ ఏ సురేందర్, డివిజనల్ ఇంజనీర్ సీహెచ్ నాగేశ్వరరావు, ఏడీఈ బి భీమ్‌సింగ్‌లు పాల్గొని విద్యుత్ పొదుపు గురించి వినియోగదారులకు, రైతులకు వివరించారు. వర్షాకాలంలో విద్యుత్ సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలు గురించి విద్యుత్ ఉన్నతాధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ ఏఈ శ్రీనివాస్, పమ్మి, ఏఈ నారాయణ, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ప్రజా ప్రతినిధులు, రైతులు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేదికపై ప్లకార్డులను ప్రదర్శించిన నూతన వధూవరులు



**కామేపల్లి, మే 4 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ పంచాయితీ కార్యదర్శి విజయ వివాహానికి గురువారం మండల పరిధిలోని జూనియర్ పంచాయితీ కార్యదర్శులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులు ప్రభుత్వం జెపిఎస్‌ను రెగ్యులర్ చేయాలని కోరారు. ఈమేరకు వివాహ వేదికపైనే ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు జి.నెహ్రూ, ఉపాధ్యక్షులు బి.రవికుమార్, ప్రధాన కార్యదర్శి పెండ్ర అనిల్‌కుమార్, జాయింట్ సెక్రటరీ ధరావత్ వరణ్, కోశాధికారి లకావత్ మోహన్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్.రాజేష్, మహిళా విభాగం అధ్యక్షురాలు హట్కర్ పార్వతి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కె.కోటేశ్వరరావు, గౌరవసలహదారు మల్లాది భాస్కర్, ఎం.సురేష్, బి.అనురాధ, భార్గవి తేజ, ఎం.రాజ్‌కుమార్, డి.రమేష్, భూక్యా వెంకటేష్, వై.విజయ, ఎల్.సురేష్, బి.అనిల్‌కుమార్, వి.రవికుమార్, ఎం.రవికుమార్, ఎన్.రవికుమార్, టి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత వైకుంఠం మృతి

**కామేపల్లి, మే 4 (ప్రభాతవార్త):** కొత్త లింగాల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశగాని వైకుంఠం మృతి తీరని లోటు అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం వైకుంఠం పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించి కాంగ్రెస్ పార్టీ జెండాని కప్పి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ ఓదార్చి వైకుంఠం రామ్‌రెడ్డి కుటుంబంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దిని రమేష్‌చౌదరి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దేవుళ్ళ రామకృష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకుమల్ల బుచ్చయ్య, కమటం వెంకటేశ్వర్లు, కమటం వీరయ్య, పందుగ కోటేశ్వరరావు, ఎరుకుల రమేష్, చెరుకుమల్ల బ్రహ్మయ్య, తోటకూరి శ్రీను, రాయల విజయ్, హెచ్ బ్రహ్మం, పగిడిపల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## జిజ్ఞాస ప్రాజెక్ట్‌కు డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపిక




**నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త):** జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు 2023కు రాష్ట్ర స్థాయి పోటీలలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ బి.నాగేశ్వరరావు పర్యవేక్షణలో రూపొందించిన స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ 'ప్రాబ్లమ్స్ ఆఫ్ ట్రైబల్ ఉమెన్ యాస్ అగ్రికల్చరల్ లేబర్స్ ఏస్టడీ' ఎంపికైంది. నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మే2న హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని తాము రూపొందించిన ఈ స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్‌ను సమర్పించారు. గురువారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిజ్ఞాస ప్రాజెక్ట్ రూపొందించిన విద్యార్థులను ప్రభుత్వ కళాశాల ప్రిన్స్‌పాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసే ఇలాంటి స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్‌లో విజ్ఞానంను పెంపొందించే అనేక అంశాలను తెలుసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకులు బానోతు నాగేశ్వరరావు, అధ్యాపకులు మాధవి, కోటమ్మ, శ్రీనివాస్, జానకిరామారావు, అనిత, డాక్టర్ ఆర్.వెంకట్రాజం, ఎస్ఎం రఫీ, కోటేశ్వరరావు, వాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయం భూముల కౌలు ఆదాయం రూ.4లక్షల 8వేలు



**నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త):** నేలకొండపల్లిలోని శ్రీభీమేశ్వరస్వామి దేవాలయంకు చెందిన భూములను సదరు దేవాలయం ప్రాంగణంలో గురువారం దేవాదాయశాఖ అధికారులు కౌలు వేలం నిర్వహించారు. సర్వే నెంబర్ 394లో గల 16 ఎకరాల 4కుంటల విస్తీర్ణంను దేవాదాయశాఖ అధికారులు కౌలు వేలం జరుపగా గువ్వలగూడెం గ్రామంకు చెందిన అమరనేని వెంకటేశ్వర్లు హెచ్చుపాటగా రూ.4లక్షల 8వేలు కౌలు వేలం పాటతో దక్కించుకున్నారు. దీంతో సదరు దేవాలయంకు రూ.4లక్షల 8వేలు ఆదాయంగా లభించింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ ఆర్.సమత, ఈవో పి.నారాయణాచార్యులు, అర్చకులు తాటిపాములలక్ష్మీనర్సింహశాస్త్రీ, పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాల వల్లనే రైతులకు తీవ్ర నష్టం

**నేలకొండపల్లి, మే 4 (ప్రభాతవార్త):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వలనే రైతాంగం మద్దతు ధరను పొందలేక తీవ్రంగా నష్టపోతున్నారని ఏపిపికేఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు తీవ్రంగా ధ్వజమెత్తారు. గురువారం ఇక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించి పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో తారం పేరుతో 5నుంచి 20కేజీల వరకు ఎంత అడిగితే అంత తగ్గించుకోవడానికి అంగీకరిస్తేనే ధాన్యం కాటా పెడతామని మిల్లర్లు చెప్పి రైతులను దోపిడీ చేస్తున్నారని, ఈ విధానాన్ని అధికారులు వెంటనే అరికట్టాలని చెప్పారు. ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకుని ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పగిడికత్తుల నాగేశ్వరరావు, చిర్రా బిక్షం, పగిడిక త్తుల రామదాసు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

## కలెక్టరేట్‌లో పిచ్చి మొక్కలను తొలగించిన కలెక్టర్ విపి. గౌతమ్



ఖమ్మం, మే 04, (ప్రభాతవార్త): కార్యాలయం, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అన్నారు. గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఐడిఓసీలో అధికారులు, సిబ్బంది చేపట్టిన కార్యక్రమంలో కలెక్టర్ విపి.గౌతమ్ ఐడిఓసీ ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్డుతూ ప్రతి గురువారం కార్యాలయం పనివే ళలు ప్రారంభానికి ముందు ఐడిఓసీ ఆవరణ, కార్యాలయం లోపల క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమకాన్ని చేపట్టాలన్నారు. పని ప్రదేశాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడి పనిపై ద్యాస పెరుగుతుందన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మన పని మనమే శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అలాగే మనం ఎక్కువ సమయం పనిచేసే కార్యాలయాన్ని కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వచ్చే డెంగ్యూ సీజన్ కావున పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు దరి చేరవన్నారు. ప్రభుత్వం విధులు నిర్వహించి సౌకర్యాల కల్పన చేస్తుందని, అట్టి సౌకర్యాలను మనం సద్వినియోగం చేసుకో టూ కాపాడుకోవాలన్నారు. అనంతరం ఐడిఓ సీలో వివిధ కార్యాలయాలు పరిశీలించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి కార్యాల యం తప్పనిసరిగా ఈ- ఆఫీస్ ద్వారా ఫైళ్ల నిర్వహణ సులభతరమే కాక, సురక్షితంగా ఉంటాయని తెలిపారు. పాత ఫైళ్లను నిబంధ నల మేరకు ఖండనము చేయాలని, అవసరం లేని ఫైళ్లను వారం లోగా తొలగించాలన్నారు. పాత ఫైళ్లలో డెస్ట్ ఏర్పడితే అనారోగ్య సమస్యలు వస్తాయని అన్నారు. వారంలోగా తిరిగి తనిఖీకివచ్చేలోపు రన్నింగ్ ఫైళ్ల నిబంధనల మేరకు భద్రపరచాల్సిన ఫైళ్ల మాత్రమే ఉండా లన్నారు. కార్యాలయం లోపల మంచి వాతా వరణం ఉండాలని, పరిశుభ్రతను పాటిం చాలన్నారు. ఈ సందర్భంగా ఐడిఓసీలో నాటిన మొక్కలలో వున్న పిచ్చి మొక్కలను తొల గించారు. పాల్గొన్న వివిధ శాఖల అధికారు లను, సిబ్బందిని ఇదే స్ఫూర్తిని కొనసాగిం చాలని అ భినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, జిల్లా రెవె న్యూ అధికారిణి ఆర్. శిరీష, జిల్లా అధికారి శ్రీని వాసరావు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌ను కలిసిన నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాజెక్టు డైరెక్టర్

ఖమ్మం, మే 04, (ప్రభాతవార్త): స్థానిక ఐడిఓసీలోని కలెక్టర్ చాంబర్‌లో నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, ఖమ్మం ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జి. దుర్గా ప్రసాద్ జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పురోగతిలో ఉన్న నేషనల్ హైవే ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తి చేయాలని పీడికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసుధన్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఖమ్మం మేనేజర్ దివ్యలు ఉన్నారు

## గంజాయి కేసులో నలుగురికి కఠిన కారాగారశిక్ష

కొత్తగూడెం లీగల్, మే 4 - (ప్రభాతవార్త): గంజాయి అక్రమ రవాణా కేసులో నలుగురికి కఠిన కారాగార శిక్ష విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం.శ్యాంశ్రీ తీర్పు చెప్పారు. భద్రాచలం పోలీసులు 2018.10.28న వాహన చెకింగ్ చేస్తుండగా సీఆర్‌పీఎఫ్ క్యాంపు వద్ద కుంట నుంచి హైదరాబాద్‌కు వెళ్లే ఏపీఎస్ ఆర్టీసీ డిపో బస్సు నంబర్ ఏపీ 29 3554లో 15 ప్యాకెట్ల గంజాయి 69 కిలోల గంజాయి వాటి విలువ రూ.3,45,000 ఏడుగురు నేరస్తులను పట్టు కొని విచారించగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మల్కాన్‌గిరిక చెందిన గోపాల్ మండల్, దీపాంకర్ యస్ నామా, సంతోష్ సర్కార్, హైదరాబాద్‌కు చెందిన అలీఖాన్, రాజీవ కుమార్ పటేల్, పులిమెట్ల చింతంగపల్లికి చెంది న స్వామి సర్కార్, మల్కాన్‌గిరికి చెందిన సమాలీముండాలను విచారించగా వారు నేర ము ఒప్పుకున్నారని పంచనామా ద్వారా అట్టి గంజాయి ప్యాకెట్లను సీజ్ చేసి అప్పటి భద్రా చలం టౌన్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై జి.యేసోబుకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్నారు. అప్పటి ఇన్స్పెక్టర్లు పి.సత్య నారాయణరెడ్డి దర్యాప్తు అనంతరం అప్పటి ఇన్స్పెక్టర్ వినోద్ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో ఎనిమిది మంది సాక్షులను విచారించారు. 10 సంవత్సరాల కఠిన కారా గార శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించారు. ఏపీపీ కమ్మరి రామారావు ప్రాసి క్యూషన్ నిర్వహించారు. లైజన్ ఆఫీసర్ ఎం.హరిగోపాల్, భద్రాచలం కోర్టు డ్యూటీ ఏఎస్సై గంజి శశిధర్ సహకరించారు.

# నేడు ఛలో భద్రాచలం

-టీఏజీఎస్ బహిరంగ సభ

-పట్టణంలో మహా ప్రదర్శన

-హాజరుకానున్న బృందా కారత్, తమ్మినేని



భద్రాచలం (ప్రభాతవార్త): తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం(టీఏజీఎస్) రాష్ట్ర మూడవ మహాసభలకు భద్రాచలం ముస్తాబయింది. మే 5, 6 తేదీల్లో భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈ మహాసభలు జరగనున్నాయి. బుధవారం నుంచి రేలావండం ఆదివాసీ సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం కాగా, శుక్ర, శనివారాల్లో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నారు. రాష్ట్ర మహాసభల నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో వేదికను సిద్ధం చేశారు. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు ఈ మహాసభకు హాజరుకానున్నారు. ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ, స్వయం పాలన హక్కులకై పోరాటంతో ఏర్పడిన తెలంగాణ ఆదివాసీ సంస్కృతి పరిరక్షణ, స్వయం పాలన హక్కులకై పోరాటంతో ఏర్పడిన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం భద్రాచలంలో మూడవ రాష్ట్ర మహాసభలను జరిపి భవిష్యత్తు పోరాటాల నిర్వహించటకై కార్యచరణను రూపొందించేందుకు సమయతమవుతున్నారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం బహిరంగ సభల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి భద్రాచలం పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన కళాకారులు ఈ ప్రదర్శనలో పాల్గొంటారు. బహిరంగ సభ సాయంత్రం 5 గంటలకు జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో ప్రారంభమవుతుంది. ఈ మహాసభకు సభాధ్యక్షులుగా టిఏజీఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంపి డాక్టర్ మీడియం బాబురావు వ్యవహరిస్తున్నారు. బాగా ముఖ్యఅతిథులుగా ఆదివాసీ అధికర్ రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందా కారత్, మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, టిఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి తోడసం భీంరావు, ఏజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, టిఏజీఎస్ రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, టిఏజీఎస్ రాష్ట్ర నాయకులు బందారు రవికుమార్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పాయం రవివర్మ, టిటిఏఎస్ జిల్లా కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు అన్నవరపు కనకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జె.రమేష్, టిఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య, టిఏజీఎస్ ఖమ్మం జిల్లా కార్యదర్శి దుగ్గి కృష్ణ తదితరులు హాజరవుతున్నట్లు టీఏజీఎస్ నేతలు తెలిపారు.

## ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

-రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా



భద్రాచలం, (ప్రభాతవార్త): స్వయం సహాయక మహిళలు ఖాళీగా ఉండకుండా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని వారి జీవనోపాధి పెంపొందించుకోవడమే గాక 10 మంది మహిళలకు ఉపాధి చూపించి వారి కుటుంబాలను పోషించుకునే విధంగా వెసులుబాటు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా అన్నారు. గురువారం భద్రాచలంలోని జగదీష్ కాలనీలో ఉదయ్ గ్రూపు మహిళలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భద్రాచలం శాఖ ద్వారా రూ.1,50,000లతో చిత్ర స్వీట్, కార యూనిట్లు నెలకొల్పుకొని నెలకు రూ.లక్ష చొప్పున టర్నోవర్ చేసుకొని వారి కుటుంబాలను పోషించుకోవడమే గాక 10 మంది మహిళలకు ఉపాధి కల్పించడం చాలా అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. కేవలం బ్యాంకు ద్వారా రూ.1,50,000 30% సబ్సిడితో ఈ యొక్క చిన్న తరహా పరిశ్రమను నడపడం మహిళల యొక్క కృషి ఎంతో ఉందని, ఇక్కడ తయారు చేసే ఆహార వస్తువులు లోకల్ సరఫరా చేయడమే కాకుండా కట్టుదిట్టమైన మంచి ప్యాకింగ్‌తో ఇతర జిల్లాలకు కూడా సరఫరా అయ్యే విధంగా ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రం మొత్తం మహిళ గ్రూప్ మహిళలకు ఇటువంటి చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకోవడానికి ప్రభుత్వం తప్పనిసరిగా సహాయం అందిస్తుందని, అందుకు మహిళలు అందరూ ఐకమత్యంగా ఉండి ఇటువంటి పరిశ్రమలు నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం మహిళలు తయారు చేసిన తినుబండారాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రూప్ మహిళలకు శాలువాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎం.హనుమంతరావు డైరెక్టర్ పిఆర్ అండ్ ఆర్‌డి, ప్రదీప్ కుమార్ స్పెషల్ కమిషనర్ పిఆర్ అండ్ డిఆర్, జిల్లా కలెక్టర్ అనుదీప్, పంచాయతీరాజ్ అధికారి రమాకాంత్, గ్రామీణ అభివృద్ధి అధికారి మధుసూదనాచారి, వివో గ్రూపు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ వ్యక్తి ఆదర్శంగా జీవించేందుకు సంస్కృతి, సంప్రదాయాలు

- పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న కూనంనేని



కొత్తగూడెం మున్సిపాలిటీ, మే 4 - (ప్రభాతవార్త): ప్రతీ వ్యక్తి ఆదర్శంగా జీవించేందుకు మన పూర్వీకులు నాటి నుంచి వస్తున్న ఆచార, వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలు దోహదపడతాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని మధురబస్తీలో శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ తల్లి విగ్రహ, యంత్ర ప్రతిష్ట మహోత్సవం గురువారం కన్నుల పండువగా జరిగింది. వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య, వార్డు పెద్దలు పిడుగు శ్రీనివాస్, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కూనంనేనితో పాటుసాబీర్‌పాషాలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలను ఆచరిస్తూనే భావితరాలను అందించడం అభినందనీయమన్నారు. ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర భారతదేశంలో అన్ని కులాలు, మతాలు ఒకరినొకరు గౌరవించుకుంటూ ముందుకు సాగితేనే సమాజం అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాను, వెంకట్, భిక్కు, ప్రేంకుమార్, శ్రీనివాస్, సరోజ తదితరులు పాల్గొన్నారు.